ప్రజాశక్తి
బుధవారం 23 జూలై 2025
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఆగస్టు నుండి ఉచిత బస్సు హామీ అమలు

మంత్రి నారాయణ

కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని ఆగస్టు 15 నుండి అమలు చేస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. కృష్ణాజిల్లా పెడనలో మంగళవారం జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికీ టిడిపి' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ వచ్చే రెండేళ్లలో పెడన ప్రజలకు తాగునీరు అందించేలా రూ.91.18 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పెడన పట్టణంలో డ్రైన్ల నిర్మాణానికి రూ.2 కోట్లు, ఎస్‌సి కాలనీలో కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనుల పూర్తికి రూ.25 లక్షలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఎంఎల్‌ఎ కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెడన అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి నారాయణను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ ఆర్‌టిసి చైర్మన్, టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, నియోజవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు, రాష్ట్ర బిసి ఫైనాన్స్ మాజీ చైర్మన్ బొడ్డు వేణు గోపాలరావు పాల్గొన్నారు. తొలుత కొనకళ్ల, కృష్ణ ప్రసాద్‌తో కలిసి మంత్రి నారాయణ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు.

అమరావతి ఇక ప్రత్యేక జిల్లా ?

- మైలవరం, నందిగామ, పేట నియోజకవర్గాలు విలీనం!
- జిల్లాల నైసర్గిక స్వరూపాల్లో మార్పులకు కమిటీ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి ప్రాంతాన్ని కొత్త జిల్లాగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈమేరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకు ప్రాథమికంగా సమాచారం సేకరించి అధ్యయనం చేసేందుకు ఏడుగురు మంత్రులు, ఉన్నతాధికారులతో కమిటీని నియమించింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అమరావతి రాజధాని ఉన్నా అన్ని పరిపాలనా పరమైన కార్యకలాపాలు ఇప్పటికీ విజయవాడ, గుంటూరు నగరాల నుండే సాగుతున్నాయి. రాజధాని ప్రాంతమంతా గుంటూరు జిల్లా పరిధిలో ఉంది. రాష్ట్ర సచివాలయం వెలగపూడిలో ఉన్నా క్షేత్రస్థాయిలో పాలనపరమైన నిర్ణయాలన్నీ గుంటూరు నుంచే చేయాల్సి వస్తోంది. రాజధానిలో విఐపిల పర్యటనలు గుంటూరు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. అలాగే రాజధానిలో శాంతిభద్రతలను కూడా గుంటూరు ఎస్‌పి పర్యవేక్షణలోనే కొనసాగుతున్నాయి. రాజధానికి ప్రత్యేక జిల్లా కేంద్రం లేకపోవడం వల్ల అమరావతికి పాలనపరమైన ప్రాముఖ్యత ఇంకా రాలేదు. దీంతో రాజధాని ప్రాంతం మొత్తాన్ని ఒక జిల్లాగా మార్చాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది. పెదకూరపాడు, తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాలతోపాటు ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలోని మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాలను కలిపి అమరావతి జిల్లాగా మార్చాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల నైసర్గిక స్వరూపం మార్పులపై కమిటీ వేసిందని అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్ర విభజన తరువాత తొలిసారిగా వైసిపి ప్రభుత్వం పార్లమెంటు నియోజకవర్గ పరిధిని ప్రామాణికంగా తీసుకుని 2022 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది.

24న 'సైన్స్, చరిత్ర మారవు'పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆడిటోరియంలో 'పార్యాంశాలు మార్చుకున్నంత మాత్రాన సైన్స్, చరిత్ర మారవు" అన్న అంశంపై ఈనెల 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు సదస్సు నిర్వహించనున్నట్లు ఎంబివికె కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో ప్రముఖ జీవ శాస్త్రవేత్త, ప్రొఫెసర్, కవి, విమర్శకులు, కవిరాజు త్రిపురనేని రామస్వామి తొలి జాతీయ పురస్కారం గ్రహీత డాక్టర్ దేవరాజు మహరాజు ప్రధానోపన్యాసకులుగా పాల్గొంటారని తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె తాత్కాలిక వాయిదా

వార్త మెయిన్‌లో

మట్టి పోసి లక్షలు నొక్కేశారు....

బురదగా ఉన్న రహదారిపై ఇబ్బంది పడుతూ వెళుతున్న ప్రజలు

- అధ్వానంగా రోడ్డు నిర్మాణం
- అడుగుతీసి అడుగువేయలేని దుస్థితి
- కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడింది !
- అధికార పార్టీ నేత నిర్వాకం
- గగ్గోలు పెడుతున్న రైతులు

ప్రజాశక్తి - మైలవరం : గ్రావెల్ రోడ్డు నిర్మాణం పేరుతో మట్టిపోసి అధికార పార్టీకి చెందిన ఓ నేత లక్షలాది రూపాయలు నొక్కేశాడు. గ్రావెల్ పోయాల్సిన చోట మట్టిపోయడంతో కొద్దిపాటి వర్షం పడినా ఆ రహదారి బురదమయంగా తయారవుతోంది. దీంతో ఆ రహదారి ద్వారా పంట పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రావెల్‌తో నిర్మించాల్సిన రహదారిపై మట్టిపోసి సరిపెట్టడంతో వర్షాకు అది కాస్తా అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. సకాలంలో పంట పొలాల్లో పనులు చేసుకోలేకపోతున్నామని, కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా రోడ్డు తయారైందని ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం మండలం పొందుగల గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంగిడికి వెళ్లే రహదారి పొందుగల గ్రామం నుండి పంగిడి చెరువు వరకు నాలుగు కిలోమీటర్లు ఉంటుంది. ఈ ప్రాంతంలో పొందుగల, విజయవాడ తదితర ప్రాంతాలకు చెందిన రైతులకు 500 ఎకరాలకు పైగానే భూమి ఉంది. వరి, మామిడి, పత్తి, మిరప తదితర పంటలను రైతులు పండిస్తున్నారు. రైతులే కాకుండా ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లతోపాటు మేకలు, పశువుల కాపర్లు ఈ మార్గం ద్వారానే రాకపోకలు సాగిస్తుంటారు. పంగిడి చెరువు సమీపంలో ఆలయం ఉంది. ఆ ఆలయానికి వెళ్లేవారికి ఇదే మార్గంగా ఉంది. గతంలో కొంతమంది రైతులు పొందుగల నుండి పంగిడివరకు ఉన్న రహదారిని గ్రావెల్ రహదారిగా ఏర్పాటు చేయాలని అధికారులు, నాయకులకు విన్నవించుకున్నారు. ఎట్టకేలకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర గ్రావెల్ రహదారి నిర్మాణానికి మండల పరిషత్ నుండి రూ.16 లక్షల నిధులు విడుదలయ్యాయి. ఈ నిధులతో గత రెండు నెలల క్రితం రోడ్డు పనులు చేశారు.

మట్టి పోసి సరిపెట్టారు

గ్రావెల్‌తో రహదారి నిర్మాణానికి నిధులు విడుదల కాగా, సంబంధిత కాంట్రాక్టర్ ఆ రహదారికి ఇరువైపులా ఉన్న మట్టి, సమీపంలో గల చెరువులోని మట్టిని పోసి మమ అనిపించాడు. దీంతో (మిగతా 2లో)

పొలాల్లోకి వెళ్లలేక పోతున్నాం

కోరంపల్లి రామకృష్ణ, రైతు, పొందుగల

నేను పదెకరాలు సాగు చేస్తున్నాను. వర్షం పడితే చేలోకి వెళ్లలేని పరిస్థితి. వరి నారు మడిలోకి వెళ్లలేక పోతున్నాము. ప్రస్తుతం బురదగా ఉన్న రహదారి వల్ల ఇబ్బంది పడుతున్నాము. గతంలో ఉన్న రహదారే బాగుంది. గ్రావెల్ పోస్తామని మట్టి పోశారు. ఏ చిన్నపాటి వర్షపు జల్లులు పడినా బురద బురదగా రహదారి తయారవుతోంది. అధికారులు స్పందించి ఈ రహదారిని అభివృద్ధి చేయాలి.

గ్రావెల్ రోడ్ ఏర్పాటు చేయాలి

పుల్లూరు సాంబయ్య, రైతు, పొందుగల.

అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉంది. బురద బురదగా రహదారి ఉండటంతో వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతోంది. వీలైనంత త్వరగా గ్రావెల్ పోసి రహదారిని అభివృద్ధి చేయాలి.

గోడౌన్లను తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి - విజయవాడ సిటీ, గన్నవరం : మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం విజయవాడ గొల్లపూడి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని సివిల్ సప్లై గోడౌన్‌ను, గన్నవరం సివిల్ సప్లై గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 41,091 పాఠశాలలు, 3,800 సంక్షేమ హాస్టళ్లకు మధ్యాహ్న భోజన పథకం కింద 25 కిలోల బస్తాల్లో బియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు. ఈ పథకాన్ని మరింత మెరుగుపరచడానికి ప్రతి బస్తాపై క్యూఆర్ కోడ్ ముద్రిస్తున్నామన్నారు. విజయవాడ ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి ఇబ్రహీంపట్నం, విజయవాడ అర్బన్, విజయవాడ రూరల్ పరిధిలోని 378 చౌక ధరల దుకాణాలకు బియ్యం సరఫరా అవుతోంది. గన్నవరం రైస్ గోడౌన్ నుంచి గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాల్లోని 103 చౌక ధరల దుకాణాలకు సరఫరా జరుగుతోందన్నారు. గత మూడు నెలల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించగా, కొంత మంది డీలర్ల వద్ద క్లోజింగ్, ఓపెనింగ్ స్టాక్‌లో గణనీయమైన వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. విజయవాడ రైస్ గోడౌన్ నుంచి రైస్ తీసుకుంటున్న నాలుగు డీలర్ల స్టాక్ వెరిఫికేషన్‌లో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఏలూరు రోడ్డులోని పోతినేని వారి వీధిలో ఉన్న ఒక చౌక ధరల దుకాణాన్ని మంత్రి తనిఖీ చేశారు. ఈ దుకాణం వద్ద డీలర్ లేకపోవడం, ఉండాల్సిన స్టాక్ లేకపోవడం, దుకాణం బయట విధిగా ఏర్పాటు చేయాల్సిన పోస్టర్ లేకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్మార్ట్ మీటర్లకు ప్రజలు వ్యతిరేకం

ఎపిసిపిడిసిఎల్ అవగాహన సదస్సులో సిపిఎం నేతలు

సదస్సులో అభ్యంతరం తెలుపుతున్న సిపిఎం నాయకులు లక్ష్మణస్వామి, అజ్మీరా, బారీ

ప్రజాశక్తి - ఉంగుటూరు : స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సులో సిపిఎం నేతలు స్పష్టం చేశారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం ఎపిసిపిడిసిఎల్, విజయవాడ విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార వేదిక ఆధ్వర్యాన విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, మండల నాయకులు అజ్మీరా వెంకటేశ్వరరావు, మహమ్మద్ అబ్దుల్ బారి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల అదనంగా బిల్లుల భారం పడుతుందన్నారు. దీనికితోడు సెల్‌ఫోన్ సిమ్ రీఛార్జి చేసుకున్నట్లు విద్యుత్ సరఫరాకు కూడా ముందుగానే రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వాధికారులకు ఏ విధమైన సంబంధం లేకుండా స్మార్ట్ మీటర్లు (మిగతా 2లో)

కిడ్నీ వ్యాధితో మహిళ మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం : ఎన్‌టిఆర్ జిల్లా అనుములంక గ్రామానికి చెందిన కుసుమరాజు నాగమణి (45) కిడ్నీ వ్యాధితో మంగళవారం మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నాగమణి కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో డయాలసిస్ చేయించుకుంటోంది. వ్యాధి తీవ్రతరం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఆమెకు భర్త, కుమారుడు, కుమార్తె. కిడ్నీవ్యాధి కారణంగా గ్రామంలో ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మరణించారు. ఇందుకు ఫ్లోరైడ్ రహిత తాగునీటి అందించడంలో ప్రభుత్వాలు విఫలం కావడమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఫ్లోరైడ్ రహిత నీటిని (కష్ణా జలాలను) అందించడానికి కృషి చేస్తున్నట్లు పాలకులు ప్రకటనలు గుప్పిస్తున్నా ఆచరణకు నోచుకోవడం లేదు. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో కిడ్నీ వ్యాధి మరణాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కష్ణా జలాలను ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు సరఫరా చేసి కిడ్నీ మరణాలను ఆపాలని ప్రజల కోరుతున్నారు.

ఫొటోగ్రఫీ పురస్కారాలకు ఎంట్రీలు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విశేష ప్రతిభకనబరిచిన ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేసేందుకు ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు ఈనెల 31వ తేదీలోపు ఎంట్రీలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో పేర్కొన్నారను. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలతోపాటు ఉత్తమ న్యూస్ ఫొటో విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒరిజినల్ ఫొటోలతో ఎంట్రీలను విజయవాడ గోపాల్‌రెడ్డి రోడ్డులోని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గహం ఆవరణంలో గల డీపీఆర్‌వో కార్యాలయంలో అందజేయాలని, ఇతర వివరాలకు 9121215373 నంబర్లో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

రోడ్లపై నీరు నిల్వలేకుండా చూడండి : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా మాన్సూన్ రెస్పాన్స్ టీం ఏర్పాటు చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. మంగళవారం సాయంత్రం తన పర్యటనలో భాగంగా బెంజ్ సర్కిల్,

నిర్మల కాన్వెంట్ రోడ్, పోస్టల్ కాలనీ రోడ్, పంట కాలువ రోడ్డు, ఏపీఐఐసీ కాలనీ, ఆయుష్ హాస్పిటల్ రోడ్, రామవరప్పాడు జంక్షన్, ఏలూరు రోడ్డు, గుణదల సెంటర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డా. డి చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కె. షమ్మీ, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి. సత్యకుమారి, పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకష్ణ నాయక్ పాల్గొన్నారు.

పరస్పరం ఫిర్యాదులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు గ్రామంలో డ్వాక్రా విఎఒ పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని, అధికార పార్టీ నాయకుడి వేధింపులు ఇందుకు కారణమణి ఆరోపిస్తూ మంగళవారం దళిత సంఘాల ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. దళిత విఎఒను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేసిన కాటేపల్లి సుబ్బారావుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేశారు. పోలీసులు సదరు వ్యక్తిపై చట్టబద్దంగా చర్యలు తీసుకుని తనకు రక్షణ కల్పించాలని ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ వద్ద శ్రీనిధి గ్రూపుల్లో డబ్బులు గోల్ మాల్ జరిగిందంటూ చిలుకూరు డ్వాక్రా మహిళలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ 13 గ్రూపుల్లో 11,10,438 రూపాయలు బుక్ కీపర్ కాంద్రు సుమవాడుకున్నట్లు తెలిపారు. దీనికి గ్రామస్తులు నిలదీయడంతో విఎఒ కాంద్రు మత్తు మాత్రలు మింగిందని చెబుతున్నారు. దీనిని పక్కదారి పట్టించేందుకు గ్రామ పెద్ద సుబ్బారావుపై ఆరోపణలు చేస్తున్నారని అంటున్నారు. సదరు మహిళపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆక్రమణలు తొలగించండి : జెసి

ప్రజాశక్తి - విజయవాడ : కాల్వలు, చెరువుల వెంబడి ఆక్రమణలను గుర్తించి, తొలగించేందుకు కార్యాచరణ రూపొందించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం జాయింట్ కలెక్టర్, జిల్లా వాచ్‌డాగ్ కమిటీ కన్వీనర్ ఎస్.ఇలక్కియ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ

Notice
IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(JUNIOR DIVISION)::TENALI
I.A.NO.2123/2023 IN O.S. NO. 471 /2023

Between:
Ande Jacob Sastry S/o.Yesurathnam aged about 62 years, R/o Door No.4-1-15,Hayyerpet, Ithanagar, Tenali, Guntur District

And

To
2.Dugani Savithri, W/o.Chennarao R/o.UD/LD63,A colony, Ibrahimpatnam post NTR district.
3.DuganiApparao, S/o.Gunnaiah R/o.UD/LD , a colony 63, Ibrahimpatnam NTR district
4.Neelaveni W/o Kantha Rao R/o.UD/LD 63 hey colony ,ibrahimpatnam, Krishna NTR district.

పైన తెలిపిన పిటిషన్ లో R2, R3, R4 రెస్పాండెంటు అయినా మీకు పై కోర్టు వారి నుండి నోటీసు పంపించినాను, మీకు నోటీసులు ముట్టనందున, శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డర్ ఇచ్చి ది 27-8-2025 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ తరుపు అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరు అవ్వగలరు. లేనిచో ఈ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును
వాయిదా తేది...27-8-2025

వి.బి.సుమంత్,
పిటిషనర్ తరపు న్యాయవాది
నారా కోడూరు, చేబ్రోలు మండలం,
గుంటూరు జిల్లా.
సెల్ నెం: **9440266919**.

ప్రకటన
మహారాజశ్రీ కృష్ణాజిల్లా 9వ అదనపు న్యాయమూర్తి వారి కోర్టు, మచిలీపట్నం లో
G.W.O.P. No. 76 OF 2024
(మైనరు కొమ్మూరి దీక్షిత, 9 సం.లు, సంరక్షకులు తండ్రి కొమ్మూరి సత్య వెంకట రఘునాథ్ దాఖలు చేసిన పిటీషన్)

మధ్య :
కొమ్మూరి దీక్షిత ..... పిటీషనరు
మరియు
నిల్ ....రెస్పాండెంట్స్

పై పిటీషన్‌లోని పిటీషనరు తన కుమార్తె మైనరు వయస్సు 9 సం.లు, కొమ్మూరి దీక్షితకు సంబంధించిన ఆస్తిని అమ్ముట కొరకు అనుమతి కోరుచూ పై పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌పై కొమ్మూరి దీక్షితకు సంబంధించిన ఆస్తిని అమ్ముటలో ఎవరికైనా అభ్యంతరములు, హక్కులు వున్న యెడల ది. 05-08-2025 న ఉదయం గం.10.30 లకు పై కోర్టు వారి యెదుట హాజరై పై కోర్టు వారికి తమ అభ్యంతరములు స్వయంగా గానీ, వారి న్యాయవాది గారి ద్వారా గానీ తెలుపుకొనుటకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

షెడ్యూలు ఆస్తి:- కృష్ణాజిల్లా, మచిలీపట్నం స.రి వారి యిలాకా, మచిలీపట్నం మండలం, సుల్తానగరం గొల్లపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని, యస్.యన్. గొల్లపాలెం గ్రామములో వున్నటువంటిన్నీ, ఆర్.యస్. నెం. 92-6 రులో య.1-00ట్లు స్థిరాస్తి శేరీ పల్లం భూమికి హద్దులు.
తూర్పు: తలుపుల సరస్వతి గారి భూమి
దక్షిణం: కొమ్మూరి మోహన మురళీకృష్ణ ప్రసాద్ గారి భూమి
పడమర: కోన భాస్కరరావు వగైరాల భూమి
ఉత్తరం : తలుపుల సరస్వతి వగైరాల భూమి
(శ్రీ కోర్టు వారి అనుమతితో)

కోట మెహర్ ప్రసాద్
మచిలీపట్నం **అడ్వకేట్, మచిలీపట్నం**
ది.21-07-2025 సెల్ నెం. **9440772309**

24న చదరంగం పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ఠాగూర్ గ్రంథాలయంలో ఈనెల 24న 135వ శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య మెమోరియల్ సందర్భంగా చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు సరస్వతీ సామ్రాజ్యం ట్రస్ట్ అధ్యక్షులు ప్రొఫెసర్ శ్రీ అయ్యంకి మురళీకష్ణ, గ్రంథాలయం గ్రేడ్‌వన్

దస్తావేజులు పోయినవి

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా కుమార్తె అన్నపునేని లావణ్య పేరున వట్లూరు పరిధిలోని, స.రి లో ద నెం 2820/2016 రుగ. రిజిస్టర్ క్రయ ద్వారా సంక్రమించిన కాళీ నివేశాన స్థలం దస్తావేజు ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, అప్పనవీడు గ్రామ రీ. స నెం.44-7Aకు దాఖల చ. గ 148.7 కు సంభందించిన దస్తావేజు ను నా ఇంటి వద్దనుండి ఒక కవర్ లో పెట్టుకొని తేది 30/6/2025 తేదీన వీరవల్లి గ్రామములో గల బ్యాంక్ నందు లోను నిమిత్తం బ్యాంక్ వద్దకు వెళ్లి చూసుకొనగా సదరు దస్తావేజులు కవర్ లోనుండి ఎక్కడో జారిపోయినవి. కావున దారిలో ఎంత వెతికిననూ దొరకలేదు, పోలీస్ స్టేషన్ లో పిర్యాదు కూడా చేసి యున్నాము. కావున ఎవరికైనా సదరు దస్తావేజులు దొరికిన యెడల తిరిగి అప్పగించిన వారికి తగిన పారితోషికం ఇవ్వ బడును.

ఇట్లు
అన్నపనేని సుధారాణి,
వీరవల్లి. ఫోన్ నెం.9032337777.

ప్రకటన

నా క్లయింటు అయిన కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయితీ ఏరియాలోని కె.సి.పి. కాలనీ, డోర్ నెం.7-236/2రు కాపురస్తులు మండవ రామలింగేశ్వరరావు గారి కుమారుడు మండవ జయదేవ్ అనువారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియ చేయునది ఏమనగా-

నా క్లయింటు ది. 19-07-2024న ఉదయం గం.11.00ల సమయంలో ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది.18-06-2014న దస్తావేజు నెం. 2783/2014గా రిజిష్టరు కాబడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఒరిజినల్ ఫోటోస్టాట్ తీయించుకొను నిమిత్తం ఉయ్యూరు గ్రామంలోని కాటూరు రోడ్డులో గల దివ్య ఫోటోస్టాట్కు వెళ్లుచుండగా ఉయ్యూరు సెంటర్లో పోయినది. సదరు దస్తావేజు కొరకు ఎంత వెదికిననూ దొరకలేదు. కావున పై తెల్పిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం. 2783/2014రు ఒరిజినల్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నా అడ్రస్సుకు గాని లేక పై తెల్పిన నా క్లయింటు అడ్రస్సుకు గాని అందచేయవలసినది లేదా నా సెల్ నెంబరుకు ఫోన్ చేయవలసినదిగా కోరుచున్నాను.

వుయ్యూరు **ఇట్లు**
ది.22-07-2025 **కాగిత గోపిచందు**
అడ్వకేట్
లక్ష్మిటాకీస్ గేటు ఎదురు బజారు
ఉయ్యూరు టౌన్, కృష్ణాజిల్లా - 521 165
సెల్ నెం.**9849286239**

ప్రకటన.
మహారాజ శ్రీ 16వ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందిగామ.
జి.డబ్ల్యూ.ఓ.పి. నెంబర్ 44/2025.

బిట్వీన్:
శీలం సుజాత .... పిటిషనర్
అండ్
నిల్ .... రెస్పాండెంట్.

పిటిషనర్ తన మైనర్ కుమారుడు అయిన శీలం వివేక్ ప్రణీత్ రెడ్డి కి తన పేరున ఆర్. ఎస్. నెంబర్ 84/1 పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో గల య. 1.43 సెంట్ల భూమిని మైనర్ అయిన శీలం వివేక్ ప్రణీత్ రెడ్డి ఉన్నత చదువుల నిమిత్తం పిటిషనర్ గార్డియన్ గా అమ్మచూపగా సదరు ఆస్తిని వీరవల్లి కల్పన అనే ఆమె క్రయం పొందుటకు ముందుకు రాగా సదరు ఆస్తి మైనర్ పేరుతో ఉన్నందున మైనర్ తరపున ఆస్తిని అమ్ముటకు పిటిషనర్ మరియు మైనర్ తల్లి అయిన శీలం సుజాత పై కోర్టు వారి నందు జి. డబ్ల్యు. ఓ. పి దాఖలు చేసి ఉన్నది. సదరు కేసు వాయిదా ది. 28-07-2025 తేదీన వాయిదా అయి ఉన్నది. ఎవరికైనా ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉన్నచో ది. 28-07-2025వ తేదీన ఉదయం 10:30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా వచ్చి ఆక్షేపణలు, అభ్యంతరములు ఉంటే తెలియపరుచుకోగలరు.

" కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం"

శ్యామల నరసింహారెడ్డి,
రావూరి వీర లక్ష్మి నారాయణ.
పిటిషనర్ తరుపు న్యాయవాదులు.
తేదీ: 11/07/2025. **నందిగామ.**

మట్టిపోసి లక్షలు నొక్కేశారు...

(మొదటి పేజీ తరువాయి)

కొందరు రైతులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే అధికారులు... రోడ్డు నిర్మాణ కాంట్రాక్టు టిడిపి నాయకుడు కావడంతో ఏమీ చేయలేక చేతులెత్తేశారు. దీంతో ఏ కొద్దిపాటి వర్షం కురిసినా రహదారి బురదమయంగా తయారై నడవడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు పంట పొలాల్లోకి సకాలంలో వెళ్లలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న పాత రహదారే నయమని అంటున్నారు. ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసిన సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. పంగిడి వెళ్లే రహదారి గురించి అసిస్టెంట్ ఇంజనీర్ పంచాయతీరాజ్ (ఎఇ, పీఆర్)ను, వివరణ కోరెందుకు ప్రజాశక్తి ప్రయత్నించగా, ఆయన స్పందించలేదు.

స్మార్ట్ మీటర్లకు ప్రజలు వ్యతిరేకం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో ఓ సాధారణ వ్యాపారుడికి వేలల్లో బిల్లులు రావడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఇలాంటి వాటికి ఎవరు సమాధానం చెబుతారని నిలదీశారు. స్మార్ట్ మీటర్లు బిగించడమంటే విద్యుత్ సరఫరా బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకోవడమే అవుతుందన్నారు. ఈ మీటర్లను అంగీకరిస్తే విద్యుత్ సంస్థ, దానికి సంబంధించిన ఉద్యోగులు కూడా ఉండరని, ఏదైనా సమస్య వస్తే సమాధానం చెప్పే పరిస్థితి కూడా ఉండదని అన్నారు. ఎపిసిపిడిసిఎల్ సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్, పూర్వ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎన్.విక్టర్ ఇమ్మానుయేలు మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్తు వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ఏవిధమైన ఇబ్బందులు ఉండవని, నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. గృహోపకరణాలైన ఫ్రిజ్, టివి, ఎసి, ఫ్యాన్, కూలర్, కంప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు భద్రంగా ఉంటాయని, అవసరం మేరకే వాటికి విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు. దీని వల్ల ఏ విధమైన ప్రమాదాలకు గురికాకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిసిపిడిసిఎల్ నుండి ఎన్.శ్రీనివాసరావు, ఆర్.సిహెచ్.శ్రీనివాసరావు, ఎ.సునీత, జిల్లా పర్యవేక్షణ అధికారి ఎం.సత్యానందం, గుడివాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిబి శ్రీనివాసరావు, ఉంగుటూరు, బాపులపాడు, తేలప్రోలు, పెదఅవుటపల్లి, ఆత్కూరు, హనుమాన్ జంక్షన్ ప్రాంతాల సబ్ స్టేషన్ ఏఈలు పాల్గొన్నారు.

Capital MMACC Society Limited
Regd.No.AMC/KNA/DCO/2018/09
#27-12-34,1st Floor,BSN Reddy Complex,Gudavalli vari Veedi,Governorpet
Near Buckinghampet Post office,Vijayawada-520002 PH:0866 2577323

మహాజనసభ నోటీసు మరియు ఆహ్వానం

Capital MMACC Society Limited వారి 7 వ మహాజనసభ సమావేశము 09.08.2025, శనివారం, సాయంత్రం 4.00 గం॥లకు విజయవాడ గాంధీనగర్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కళ్యాణ మండపం నందు ఈక్రింది ఉదహరించిన అంశములను చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున సొసైటీ సభ్యులందరు మహాజనసభలో పాల్గొని మహాజనసభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

చర్చనీయాంశములు :

1. To Ratify all Memberships opened and withdrawn for Fy-2024-25.
2. To consider and adopt the Annual Report of the activities of the Society for the year 2024-25.
3. To consider and adopt the Statement of Accounts & Statutory Audit Report for the year 2024-25 .
4. To consider and adopt the long - term perspective plan and annual operational plan and budgets for fy-2025-26.
5. To Approve the Distribution of Net Profit/ Surplus for the year 2024-25
6. To consider appointment of Statutory Auditor and Internal Auditor for the year 2025-26 and fix remuneration.
7. To Review on overdue loans of the society.
8. To Approve the remuneration paid / payable to the Directors.
9. To Approve for payment of Interest on share capital and patronize dividend to the members for Fy . 2024-25
10. Approval of various resolutions passed by the Board of Directors and Committees for the year 2024-2025.
11. To Approve for Welfare Expenses incurred for members of the society and Ratify the Expenses,spend beyond the budget for the year 2024-2025
12. Any other subject with the prior permission of the Chairman.

Place : vijayawada **For & on behalf of Board of Directors**
Dated : 23.07.2025 **(E.Krishnaveni)**
SECRETARY

గ్రామపంచాయతీ కార్యాలయము, గరికపర్రు
తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా.
బహిరంగ వేలం

తేదీ: 22/07/2025

కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, గరికపర్రు గ్రామ పంచాయతీ పరిధిలో గల గుడిసేవాని చెరువులో చేపలు పట్టుకుని ఫలసాయం అనుభవించు హక్కు లీజు 2025-26 సం.ల నుండి 2027-28 సం.ల వరకు (3 సం.ల కాలము) ది.30.07.2025వ తేదీ మధ్యాన్నం గం.03:00 లకు గరికపర్రు గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తోట్లవల్లూరు మరియు గరికపరు గ్రామ సర్పంచ్ వారి సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ బహిరంగ వేలము నిర్వహించబడును. బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు ధరావత్తు రూ.25000/-లు చెల్లించి పాటలో పాల్గొనవలెను, ధరావత్తు చెల్లించని వారిని వేలమునకు అనుమతించరు. వేలము షరతులు, ఇతర విషయములు పంచాయతీ కార్యాలయము పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

పాటలో పాల్గొనుటకు షరతులు :-

1. పంచాయతీకి గతములో ఏ విధమైన బకాయిలు ఉన్ననూ పాటలో పాల్గొనుటకు అనర్హులు.
2. పాట ముగిసిన దరిమిలా 24 గం.లలో మొదటి సం. రపు మొదటి కిస్తీ చెల్లించవలెను.
3. పాట ముగిసిన 3 రోజుల లోపల పాట మొత్తమును సరిపడు సాల్వెన్సీ ధృవ పత్రం తహశీల్దార్ వారి నుండి పొంది పంచాయతీకి సమర్పించవలెను.
4. పాట ముగిసిన 3 రోజుల లోపల రూ. 100/- స్టాంపు పేపరుపై పాట షరతులు అగ్రిమెంట్ వ్రాసి చేసి ఇవ్వవలెను. రిజిస్టర్ కాబడని అగ్రిమెంట్ అంగీకరించబడదు.
5. అగ్రిమెంట్ వ్రాయించు వ్యక్తి యొక్క చిరునామా ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు సక్రమముగా ఉండవలయును.

సం/- బి.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, గరికపర్రు.
తోట్లవల్లూరు మండలం,

24న గవర్నర్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

అధికారులకు సూచనలిస్తున్న గీతాంజలి శర్మ

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఈ నెల 24వ తేదీన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టులో జరగనున్న ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 57వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఏఎస్పీ సత్యనారాయణ, రాష్ట్ర గవర్నర్ ఎడిసి మేజర్ అమన్ దీప్ సింగ్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి రామచంద్రరావు ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గీతాంజలి శర్మ మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. గవర్నర్‌కు గ్రీన్ రూమ్ ఏర్పాటు, వేదికపైన సీటింగ్, వేదిక అలంకరణ, పిఏ సిస్టం, ఎల్ఈడి స్క్రీన్లు, లైవ్ కవరేజ్, ఇంటర్నెట్ తదితర అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రస్టు ఆవరణలో వైద్య శిబిరంతో పాటు అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆడిటోరియం వెలుపల విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమాన్ని వీక్షించేందుకు వీలుగా ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ శర్మిష్ఠ, అగ్నిమాపక శాఖ అధికారి యేసురత్నం, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి షేక్ షాహిద్ బాబు, డీఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా శిరోమణి

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ ప్రాంతానికి చెందిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి వడ్లమూడి శిరోమణి ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ నెల 20వ తేదీన సికింద్రాబాద్‌లోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో వ్యక్తిత్వ వికాస తరగతులకు సంబంధించిన పలు రకాలైన అంశాలపై నెల రోజుల పాటు సాగిన ఆన్లైన్, ఆఫ్‌లైన్‌లో శిరోమణి శిక్షణ తీసుకున్నారు. ఆమెకు ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు, నేషనల్ బిజినెస్ హైడ్ బి.సుధీర్, రీజనల్ ప్రసిడెంట్ దాసరి త్రినాథ్ ట్రైనర్ సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా శిరోమణి మాట్లాడుతూ ఫౌండేషన్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే విధంగా ఏవైనా ఐదు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా వారికి అవసరమైన అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు.

28, 29 తేదీల్లో పాస్‌పోర్ట్ మేళా

ప్రజాశక్తి-మొవ్వ: శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠంలో ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహించే పాస్‌పోర్ట్ క్యాంప్‌లో పాల్గొనే దరఖాస్తుదారులు తమ పేర్లను, ఫోన్ నెంబర్లను గ్రామపంచాయతీ కార్యాలయాలలో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో దయాల సుహాసిని పేర్కొన్నారు. కూచిపూడి నాట్యకళాపీఠంలో ఈ క్యాంపు నిర్వహణ కోసం కళాకారుల నాట్య ప్రదర్శనకు సమకూర్చాల్సిన హక్కులపై ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవిబాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులులతో చర్చించారు. పాస్‌పోర్టు కోసం దరఖాస్తు దాఖలు చేసుకునే అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, పదో తరగతి మార్కు లిస్ట్, పాన్‌కార్డులతో హాజరుకావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ఎఆర్ ఫణీంద్ర, లైబ్రేరియన్ ఫణికుమార్, గ్రామ పెద్ద కొండవీటి అమర బాలేశ్వరరావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు వెంపటి గోపాలకృష్ణ, నాయకులు పామర్తి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమాచార్యులు శత జయంతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: తెలంగాణ పోరాట యోధులు, కవి దాశరథి కృష్ణమాచార్యులు శత జయంతి వేడుకలు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో మంగళవారం నిర్వహించారు. దాశరథి చిత్రపటానికి నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకట్రావు పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ దాశరథికి గాంధీ క్షేత్రంతో అభినాభావ సంబంధం ఉందన్నారు. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరచి నిజామును ఎదిరించిన గొప్ప పోరాట యోధుడు అని కొనియాడారు. కవిగా, ఉత్తమ సినీ గేయాల రచయితగా ఎన్నో ఉత్తమ గీతాలు రచించారని ప్రశంసించారు. ప్రముఖ కవి గుడిసేవ విష్ణు ప్రసాద్, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కోనపరెడ్డి చంద్రశేఖర్ దాశరథి రచించిన గీతాలు ఆలపించి ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో టిసి అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, సింహాద్రి పవన్, మల్లపూడి శ్రీనివాసరావు, రేపల్లె మాధవ, గరికపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు త్వరగా చేయాలి : రాము

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

ప్రజాశక్తి-గుడివాడ: అలసత్వానికి తావు లేకుండా డ్రైనేజీల మరమ్మత్తులు, తదితర అభివద్ధి పనులను వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని ప్రజావేదిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా డ్రైనేజీల్లో జరుగుతున్న అభివద్ధి పనుల పురోగతిపై డ్రైనేజీ డి.ఇ నాగేంద్రకుమార్, ఏ.ఈ.అనిల్‌కుమార్‌లతో ఎమ్మెల్యే రాము సమీక్షా సమావేం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా డ్రైనేజీల్లో తూడు కాడ తొలగింపు, ఇతర అభివద్ధి పనులు 90 శాతానికి పైగా పూర్తయినట్లు తెలిపారు. భారీ వర్షాల దష్ట్యా చంద్రయ్య డ్రైన్‌లో ఉన్న గండ్లు పూడ్చాలన్నారు. ప్రధానంగా మేజర్ డ్రైన్లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా ఇప్పటికే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: వరి పండించే ప్రతి రైతు పంట బీమా చేసుకోవాలని చల్లపల్లి వ్యవసాయ అధికారి కె.మురళీకృష్ణ రైతులకు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పురిటిగడ్డ, నడకదురు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంటల భీమా రైతుకు అండగా ఉంటుందని వివరించారు. వరి పండించే రైతు ఎకరానికి రూ.835 చొప్పున వచ్చే నెల 15 నాటికి రైతు వాటాగా ప్రీమియమును సచివాలయం, పిఎసిఎస్, కామన్ సర్వీస్ సెంటర్, తపాల కార్యాలయంలో చెల్లించవచ్చని తెలిపారు. పసుపు పంటకు ఎకరాకు రూ.1100 ప్రీమియంను ఈ నెల 31లోపు చెల్లించాలన్నారు. మండలంలోని అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం లబ్ధిదారుల జాబితాను రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఇంకనూ ఎవరైనా అర్హులు జాబితాలో లేనట్లయితే పట్టాదారు పాసుపుస్తకం నకలు, ఆధార్ కార్డు తీసుకుని ఈ నెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు రైతు సేవ కేంద్రాల్లోని వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు.

రమేష్‌బాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ సింహాద్రి రమేష్‌బాబు జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం అవనిగడ్డలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సుమతి దేవి, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, సింహాద్రి వెంకటేశ్వరరావు, గాజుల జయ గోపాల్ సర్పంచులు దాసరి విజయ్‌కుమార్, వాకా రమేష్ తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి:** వైసిపి అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు జన్మదిన వేడుకలు చల్లపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన సెంటర్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ కేకు కట్ చేసి సింహాద్రి రమేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీరం సత్యనారాయణ, బొందలపాటి లక్ష్మి, మోపిదేవి ద్వారకానాథ్, మత్తి రాంబాబు, గుర్రం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గవర్నర్‌ను కలిసిన బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు సాంస్కృతి పురస్కార ప్రదాన ఉత్సవ సభకు ఆహ్వానం పలుకుతూ తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మంగళవారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి వెలుదండ నిత్యానందరావుతో కలిశారు. మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలు వచ్చే నెల 4వ తేదీ నుంచి ప్రారంభమై ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏడాది పాటు ఘనంగా జరగనున్నాయని చెప్పారు. ఇందులో భాగంగా హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో 13వ తేదీన మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కార ప్రదాన ఉత్సవ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పోస్టల్ ద్వారా మెరుగైన సేవలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వేగవంతమైన సేవలు అందించడానికి భారత ప్రభుత్వ తపాలా శాఖ అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0 ముందుకు తెచ్చిందని మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు తెలిపారు. టెక్నాలజీ 2.0 ఫేజ్-1లో భాగంగా మంగళవారం అవనిగడ్డ పోస్ట్ ఆఫీస్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కొత్త టెక్నాలజీ ద్వారా ప్రజలు తమ ఇంటి వద్ద నుంచే రిజిస్టర్ లెటర్స్, స్పీడ్ పోస్ట్‌లను బుక్ చేసుకోవచ్చునని, డెలివరీకి సంబంధించిన అప్డేట్స్ ఎప్పటికప్పుడు పొందవచ్చునని ఈ పోస్టు ద్వారా ఓటిపి బేసిడ్ ఆధార్ బేస్డ్ డెలివరీని ప్రజలు ఎంచుకోవచ్చునని యూపీఐ ద్వారా నగదు లావాదేవీలు చేసే సౌకర్యం కూడా కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ నాగరాజు, పోస్టుమాస్టర్ సుధాకర్, డిప్యూటీ పోస్ట్ మాస్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నాసా కాంటెస్ట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్ర స్థాయిలో నిర్వహించే నాసా ప్రాజెక్టులో భాగంగా విధియా అనే ప్రాజెక్టుకి తమ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు స్థానిక కొత్తపేటలోని శ్రీ చైతన్య స్కూలు ప్రధానోపాధ్యాయురాలు గాయత్రీదేవి తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తూ షీల్ట్ అండ్ గోల్డ్ మెడల్స్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. ఇది విద్యార్థుల నైపుణ్యాన్ని, అంకిత భావాన్ని తెలియ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ జీఎం మురళీకృష్ణ, ఆర్ఐ ధీరేంద్ర, కోఆర్డినేటర్ జె. శ్రీనివాసరావు, డీన్ నరసింహులు, నాసా ఇన్చార్జి సల్లా ఉద్దీన్ పాల్గొన్నారు.

అచ్యుతానందన్‌కు నివాళి

ప్రజాశక్తి-గుడివాడ: సిపిఎం సీనియర్ నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ ఆశయ సాధనే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం సీనియర్ నాయకుడు నీలం మురళీకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అచ్యుతానందన్ సంస్మరణ సభ స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముందుగా అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సభలో మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ అచ్యుతానందన్ ముఖ్యమంత్రిగా పనిచేసినప్పటికి నిస్వార్థంగా, నిజాయితీగా, నిరాడంబరంగా, సామాన్య కార్యకర్తలతో కలిసి జీవించిన ఆయన జీవితం ఆదర్శనీయమన్నారు. ఈ సభలో ఎల్ సురేంద్ర, పి రజిని, సిహెచ్ శివ, ఆర్ కొండ, అంకెం వెంకటరావు, నారాయణరావు, విజయ్ కుమార్, త్రిమూర్తులు, శ్రీనివాసరావు, ఎ వెంకటేశ్వరరావు, వి కృష్ణ కిషోర్, ఎల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
కంకిపాడు: కంకిపాడులోని సిపిఎం కార్యాలయంలో మండల కార్యదర్శి టి.నరేష్ అధ్యక్షతన జరిగిన సభలో అచ్యుతానందన్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు, మండల కార్యదర్శి టి నరేష్, మండల కమిటీ సభ్యులు వి శివ శంకర్, కుమారి, శ్రీహరి, జాను మోజెస్, మరియాదాసు, జోజి, నాగేశ్వరరావు, రవికుమార్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో..

కంకిపాడులో...

సిపిఎం పోరాట ఫలితంగా ఎన్‌హెచ్ 65పై ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - విజయవాడ : సిసిఎం పోరాట ఫలితంగా ఎన్‌హెచ్ 65పై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నారని సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ పేర్కొన్నారు. విజయవాడలో నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన ఎన్‌హెచ్ 65 జాతీయ రహదారిపై ప్రమాదాలను అరికట్టేలా చర్యలు చేపట్టాలని వారం రోజుల క్రితం రాణిగారితోట ఎన్‌హెచ్ఎఐ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా నేతాజీ వంతెన ప్రాంతంలో ప్రజలు రహదారి దాటేందుకు వాహనాలు వెళ్ళే సబ్ వే నిర్మాణం చేపట్టాలని నిరసన చేశారు. అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇక్కడి ప్రజలు రోడ్డు దాటేందుకు 3కిలో మీటర్లు ప్రయాణిస్తున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని వారిని కోరారు. వాహనాల వేగాన్ని నియంత్రించేలా స్పీడ్ బ్రేకర్లు, బ్లింకర్లు వంటివి ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు మంగళవారం స్పీడ్ బ్రేకర్‌లు బ్రేకర్లు వేశారు. కానీ ఇది సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని, సబ్ వే ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కార్యవర్గ సమావేశం లో మాట్లాడుతున్న ఏ.సుందరయ్య

కరువు భత్యం, మధ్యంతర భృతి ప్రకటించాలి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : స్థానిక యు టీ ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఫ్యాప్టో ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ ఏ.సుందరయ్య (యుటిఎఫ్) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పి. ఆర్ సి కమిటీ కి కమిషనర్ ను వెంటనే నియమించాలని , ఈ లోగా 30 శాతం మధ్యంతర భతి ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న కరువు భత్యాలు ,2021 నుండి పెండింగ్ లో ఉన్న సరెండేర్ లీవ్ బకాయి చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఉపాధ్యాయులు పాఠశాలలో విలువైన సమయంను బోధనకు కేటాయిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. సెక్రటరీ జనరల్ డాక్టర్ ఇంటి రాజు మాట్లాడుతూ జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు వారంలో కనీసం ఒకరోజు మండలంలో అందుబాటులో ఉండి ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి రాజు గత కార్యకలాపాల రిపోర్టుని ప్రవేశపెట్టారు . డిప్యూటీ సెక్రెటరీ జనరల్ శ్రీ వి.భిక్షమయ్య,(ఎస్టియు), సదారతుల్లా బేగ్ (ఎపిపిటిఎ),కార్యవర్గ సభ్యులు వి.రాధిక, ఎపిటిఎఫ్ 257, వెంకట నారాయణ(హెచ్ఎంఎ), ఎండి. అష్ హర్ రుష్ది (రుటా) తదితరులు ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి, మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు పూర్ణ చంద్ర రావు, కిశోర్ పాల్గొన్నారు..

వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : అమరావతి రాజధాని నిర్మాణంలో తాము కూడా భాగస్వామ్యం అవుతామని, రాష్ట్ర అభివృద్ధిలో విజనరీ ముఖ్యమంత్రితో కలిసి నడుస్తామని తెలిపారు. ముస్లిం నేతలు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంఎల్‌ఎలు గద్దె రామ్మోహన్‌రావు, బోడే ప్రసాద్, కృష్ణా జిల్లా గవర్నమెంట్ ఖాజీ సయ్యద్ హబీబుల్లా హుసేని, షా బుఖారి ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా ముఖ్యమంత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. అతిపెద్ద ఈద్గా నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యేలు గద్దె రామారావు, బోడె ప్రసాద్ విజ్ఞప్తి మేరకు తాడిగడపలో ఖాజీ మాన్యం రెండు ఎకరాలు ఇచ్చేందుకు అంగీకరించామని తెలిపారు. హజ్ హౌస్ నిర్మాణానికి నిడమనూరు 5 ఎకరాలు భూమి ఇవ్వడానికి సిద్ధమేనని ఖాజీ హబీబుల్లా హుసేని ముఖ్యమంత్రికి తెలిపారు.వక్ఫ ఆస్తులు ముస్లింలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం మరే కార్యక్రమం చేసిన సహకరిస్తామని తెలిపారు. అనంతరం ఖాజీ ఇనాం సర్వీస్, వక్ఫ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. తాడిగడప, నిడమనూరు, నున్న, గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం జాకీర్ హుస్సేన్ కాలేజ్ భూములను కాపాడాలని వినతిపత్రం అందజేసారు.

తాగునీటి నాణ్యతపై అప్రమత్తత అవసరం

కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

నీటిని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : వర్షాకాలం నేపథ్యంలో నగర ప్రజలకు సరఫరా చేసే తాగునీటి శుద్ధి, నాణ్యతా ప్రమాణాలు, సరఫరా వ్యవస్థలో ఎక్కడా లోపాలు ఉండకూడదని, ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ నగరపాలక సంస్థ డా. కెఎల్ రావు హెడ్ వాటర్ వర్క్సును సందర్శించి నీటి శుద్ధి, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. సమగ్ర నిర్వహణ వివరాలతో పాటు ఆధునిక మౌలిక వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. 5 ఎంజీడీ ఇన్‌టేక్ వెల్, ఫిల్టరేషన్ ప్లాంట్, క్లారిఫ్లోక్యులేటర్, క్లోరినేషన్ ప్లాంట్, పంప్ హౌజ్ తదితరాల పనితీరును పరిశీలించారు. రెసిడ్యూల్ క్లోరిన్ పరీక్ష తీరుతెన్నులను పరిశీలించారు. నీటిశుద్ధికి కలుపుతున్న ఆలం పరిమాణం వంటి విషయాలను అధికారులు వివరించారు. రోజుకు 210 ఎంఎల్‌డీ తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సురక్షిత తాగునీరు ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత కీలమని.. తాగునీరు శుద్ధి, సరఫరా వ్యవస్థలో ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. పైపుల లీకేజీ వంటివాటివల్ల నీరు కలుషితమైతే డయేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదముందని ప్రత్యేక బృందాలు నిరంతర తనిఖీలతో మొత్తం నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. పర్యటనలో కలెక్టర్ వెంట విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, పర్యవేక్షణ ఇంజినీర్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రజా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటూ రాజకీయాలకతీతంగా సేవలందిస్తూ ఐక్యంగా కలిసి ముందుకెళ్దామని ఎమ్మెల్యే సుజనా చౌదరి వైసీపీ కార్పొరేటర్లకు పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం కూటమినేతలతో కలిసి రూ 1 కోటి 43 లక్షల 17 వేల నిధుల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎంఎల్‌ఎ శంకుస్థాపనలు చేశారు. ఈ మేరకు 43వ డివిజన్, కనకదుర్గ రెడ్డి కాలనీలో రూ.23.07 లక్షలతో చేపట్టనున్న సీ సీ రోడ్లు, కల్వర్టులు, ప్రజాశక్తి నగర్‌లో రూ.32 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వైసీపీ కార్పొరేటర్ భాపతి కోటిరెడ్డి, కూటమినేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం 50 వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో సుమారు రూ.50 లక్షలతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కూటమినేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. 51 డివిజన్ శ్రీనివాస్ మహల్ బ్యాక్ సైడ్ కొండ ప్రాంతంలో రూ 38.82 లక్షలతో చేపట్టనున్న సీ సీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, పడాల వారి వీధి కొండ ప్రాంతంలోని మెట్ల మరమత్తుల పనులకు, వాటర్ పైప్ లైన్ మరమత్తులకు టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, కూటమి నేతలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. పశ్చిమ అభివృద్ధిలో మేయర్ భాగస్వామ్యం కూడా అవసరమని అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మేయర్ కూడా పాల్గొనాలనీ సుజనా పిలుపునిచ్చారు. పశ్చిమ అభివృద్ధి కోసం మేయర్ కూడా తమతో కలిసి రావాలని తన మాటగా చెప్పమని కార్పొరేటర్ భాపతి కోటిరెడ్డిను ఎమ్మెల్యే సుజనా కోరారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ శ్రీనివాసరావు, డీ ఈ పురుషోత్తం, కరుణాకర్, ఎ ఈ ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

'సితార సెంటర్ వద్ద ఫుడ్ కోర్టు వద్దు'

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : జాతీయ రహదారి మీద ఫుడ్ కోర్టును ఏ విధంగా ఏర్పాటు చేస్తారో స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరితో పాటు అనుమతులు ఇవ్వడానికి సిద్ధపడిన అధికారులు పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు సమాధానం చెప్పాలని వైసీపీ నేత గుంటూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పోతన మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ పశ్చిమంలోని సితార సెంటర్ బైపాస్ రోడ్డు వద్ద ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడం వలన ఒకరిద్దరు వ్యక్తులకు తప్ప ఇటు చిరు వ్యాపారస్తులు గాని అటు కార్పొరేషన్ గాని ఉపయోగం లేదని పేర్కొన్నారు. సితార సెంటర్ వద్ద నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీ వరకు పదుల సంఖ్యలో బార్లు, వైన్ షాపులు ఉన్నాయి... మందుబాబుల టచ్చింగ్ కోసం ఫుడ్ కోర్ట్ ని ఏర్పాటు చేస్తున్నారా అని సుజనాను ప్రశ్నించారు. ఈ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు కారణంగా భవానిపురం, విద్యాధరపురం, ఏకలవ్య నగర్ ఊర్మిళా నగర్ కబేలా సెంటర్ తదితర ప్రాంతాల్లో చిరు వ్యాపారస్తులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేస్తే గంజాయి డ్రగ్స్ బ్లేడ్ బ్యాచ్ వారికి అడ్డాగా మారే ప్రమాదంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడే అవకాశం ఉందన్నారు.

వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - నందిగామ :

వరదలు వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను రక్షించటానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలని నందిగామ మున్సిపల్ కమిషనర్ లోవ రాజు పేర్కొన్నారు. నందిగామ పురపాలక సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్‌లో వరదల వల్ల విపత్తు పై ఏ విధంగా చర్యలు తీసుకోవాలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ లోవరాజు మాట్లాడుతూ రానున్న 5 రోజుల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం వల్ల జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, నందిగామ పురపాలక సంఘం పరిధిలో లోతట్టు ప్రాంతాల్లో నష్టాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. శిథిలావస్థలో వున్నా ఇండ్లను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పురపాలక సంఘం పరిధిలో అత్యవసర సేవల క్రింద ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా సచివాలయ సిబ్బందిని కార్యాలయము నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ నియమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ ఫణి శ్రీనివాసరావు మున్సిపల్ మేజేజర్ దేవి, టౌన్ ప్లానింగ్ సూపర్ వైసర్ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులు గుర్తింపు తెచ్చుకోవాలి

టీచర్లను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులకు, తోటి ఉపాధ్యాయులకు నాయకత్వం వహిస్తూ సమగ్ర విద్యను అందించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ మార్గదర్శకంగా నిలవాలని సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాస రావు అన్నారు. పాఠశాల నిర్వహణ, అభివృద్ధిలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. మంగళవారం విజయవాడలోని ఆంధ్రా లయోలా కాలేజీ ప్రాంగణం ఎస్-జె ఎక్సలెన్స్ సెంటర్లో పిఎంశ్రీ ఫేస్ 7కు చెందిన 80 - పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రెండు రోజుల పాటు ప్రబంధ్ పోర్టల్, పాఠశాల సమగ్ర అభివృద్ధి కోసం బడ్జెట్ రూపకల్పన అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాలల్లో లైబ్రరీ, సైన్స్ ల్యాబ్స్, క్రీడా మైదానాలు, కిచెన్ గార్డెన్ విద్యార్థులు సద్వినియోగపరచుకునేలా అవగాహన కల్పించాలన్నారు. చదువుతో పాటు వత్తి, జీవన నైపుణ్యాలు పెంపొందించాలన్నారు.

కెబిఎన్ విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో గాంధీనగర్‌లోని రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా 15 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లుడుతూ అన్నిదానాల కన్నా రక్తదానం మిన్న అన్నారు. విద్యార్థుల్లో రక్తదానం పట్ల అపోహలు పోగొట్టి, ఈ దిశగా వారిలో చైతన్యం తెచ్చేందుకు నిర్ణీత వ్యవధుల్లో రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడారు.

యుబిఐ-హెచ్‌ఆర్ వీక్ వాక్‌థాన్

ప్రజాశక్తి-విజయవాడ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ).. రీజనల్ ఆఫీస్, జోనల్ ఆఫీసు సంయుక్తంగా హెచ్‌ఆర్ వీక్-2025 సందర్భంగా నగరంలోని బీఆర్‌టీఎస్ రోడ్డులోని శారద కాలేజీ నుండి మంగళవారం వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిల్లాలో 73 బ్రాంచులు, 699 మంది సిబ్బందితో లీడ్ బ్యాంక్‌గా సమర్థవంతంగా బ్యాంకింగ్ సేవలందిస్తోంది. ఈ సందర్భంగా సేవలను ముందుకు తీసుకెళ్తున్న సిబ్బంది అంతా కలిసి బ్యాంక్ యొక్క ప్రాముఖ్యత మరియు పథకాలపై ప్రాచుర్యం కల్పించే విధంగా ఈ వాకథాన్ నిర్వహించడం జరిగింది. యూనియన్ బ్యాంక్ జోనల్ హెడ్ సీవీఎన్ భాస్కరరావు, రీజినల్ హెడ్ ఎంవీ తిలక్, ఇతర ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

పేటను ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న జగ్గయ్యపేటను ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కోదాడ రోడ్డు లోని డిపో సెంటర్ లో గల భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం (పిల్లలమర్రి భవన్) లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శంకర్ మాట్లాడుతూ ఆగస్టు 1, 2 తేదీలలో జరగనున్న ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా మహాసభలకు సంబంధించిన వాల్ పేపర్స్ సిపిఐ నాయకులు ఆవిష్కరించారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప, జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ విజేత వెంకటేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి - తిరువూరు : విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామానికి చెందిన ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ విజేత కుందేటి వెంకటేశ్వరరావును ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సన్మానించి అవార్డు, సర్టిఫికెట్ అందజేశారు. ప్రపంచంలో పేరు గాంచిన ఇమేజ్ కొలీగ్ సొసైటీ యుఎస్ఎ సంస్థ ప్రతీ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా వివిధ అంశాలపై ప్రతిభ చూపిన ఫోటోగ్రాఫర్‌లకు పురస్కారాలు అందజేస్తుంది. ఈఏడాది మార్చి నెలలో ఒరిస్సాలోని అతిమారుమూల కొండకోనల్లో నివశించే బోండ గిరిజనుల జీవనశై లిపై12 ఛాయలతో కూడిన పోర్ట్ఫోలియో పంపగా న్యాయనిర్ణేతలు ముగ్ధలై వెంకటేశ్వరరావుకు అసోసియేట్ షిప్ అనే హానరును ఎంపిక చేసింది. ఆ సంస్థ చైర్మెన్ టో నీలీ మంగళవారం ఈ మెయిల్ ద్వారా సర్టిఫికెట్‌ను ఆయనకు పంపారు.

స్మార్ట్‌మీటర్లను రద్దు చేయాలి

పామర్రులో...

ప్రజాశక్తి-పామర్రు: ప్రజలపై భారాలు మోపే స్మార్ట్ మీటర్లను బిగించడం ఆపాలని, ఇప్పటికే బిగించిన మీటర్లను తొలగించాలని, సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఐక్యవేదిక సమావేశం స్థానిక బరిగెల కోటేశ్వరరావు భవనంలో జరిగింది. జిల్లా బిల్డింగ్ వర్కర్స్ సంఘం నాయకుడు వేము పెదబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు శివ నాగేంద్రం మాట్లాడుతూ ప్రభుత్వం బాగున్న డిజిటల్ మీటర్లను తొలగించి మోసపూరిత మాటలతో, బెదిరింపులతో స్మార్ట్ మీటర్లను బిగిస్తుందన్నారు. ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు ప్రయత్నిస్తుందన్నారు. స్మార్ట్ విధానంలో ముందుగానే బిల్లులను వసూలు చేస్తారని, తప్పుడు రీడింగులతో బిల్లులు వచ్చినా సమాధానం చెప్పే నాధుడే ఉండడని అన్నారు. 'టైం ఆఫ్ ది డే' విధానంతో ఒక్కొక్క సమయానికి ఒక్కొక్క రేటు నిర్ణయించి ఎక్కువ చార్జీలు వసూలు చేస్తారని తెలిపారు. ప్రమాదకర విద్యుత్ సంస్కరణలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శీతాల ప్రసాద్, సామాజిక కార్యకర్త పీఎంఎస్ ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి ఓ.గంగాధర్, దునుకు రఘునాథరావు, ఇంటి రాజు, కే నాగభూషణం, యార్లగడ్డ శ్రీనివాస్, బుద్ధుల మురళి, హుస్సేన్, శ్రీను మేస్త్రి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ:** విద్యుత్ భారాలపై ప్రజా సంఘాల ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం కూచిపూడిలో కాంచనరావు భవనంలో జరిగింది. స్మార్ట్ మీటర్ల బిగింపు తక్షణమే ఆపాలని, బిగించిన స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని, ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23 నుండి ఆగస్టు 4 వరకు గ్రామగ్రామాన ప్రచారాలు, సంతకాల సేకరణ నిర్వహించి అనంతరం 5వ తేదీన కూచిపూడి సెంటర్లో నిరసన తెలియజేసి అనంతరం ర్యాలీగా మొవ్వ విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈకి సంతకాలతో కూడిన వినతిపత్రం సమర్పించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, సిపిఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి కాకి రాజశేఖర్, యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు పాగోలు రమేష్‌బాబు, వ్యవసాయ కార్మిక సంఘం పామర్రు నియోజవర్గ అధ్యక్షులు సి.నాగేశ్వరావు, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొడాలి కరుణకరరావు, సిఐటియు నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, దుర్గారావు, టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పిట్టు శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు కొండా నాగేశ్వరావు, లారీ యాజమానులు సంఘ సభ్యులు వంపుగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి:** స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో ప్రజావేదిక ఆధ్వర్యంలో ఏపీ రైతు సంఘం నాయకులు హనుమాన్ల సురేంద్రనాథ్ బెనర్జీ, సిఐటియు నాయకులు మహమ్మద్ కరీముల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు మాట్లాడుతూ విద్యుత్ అదనపు ఛార్జీలపై వైసిపి, టిడిపి ఒకరినొకరు విమర్శించుకుంటూ ప్రజలపై వేల కోట్ల భారాలు వేస్తున్నారన్నారు. ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల విధానానికి స్వస్తి పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి వరదా హరగోపాల్, రైతు సంఘం నాయకులు నంద్యాల ప్రభు, వేమూరి రత్నగిరి, దాసి సీతారామరాజు పాల్గొన్నారు. ముందుగా కేరళ మాజీ మంత్రి విఎస్ అచ్యుతానందం మృతి పట్ల మౌనం పాటించి నివాళు లర్పించారు.

మొవ్వలో...

పారిశుధ్య నిర్వహణ పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగానే జరుగుతుందని కేంద్ర బృందం అధికారి రవివర్మ తెలిపారు. మండలంలోని కవుతరం గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా కేంద్ర బృందం మంగళవారం సర్వే నిర్వహించింది. కవుతరం గ్రామంలోని కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి కేంద్రం, సచివాలయం, గ్రామపంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాల్లో పారిశుధ్యం నిర్వహణపై సర్వే నిర్వహించారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్వహణ, చెత్త సేకరణ నిర్వహణ వివరాలను ఇళ్ల దగ్గరకు పెళ్లి పరిశీలించి వివరాలను సేకరించారు. గ్రామస్తులు శానిటేషన్ నిర్వహణ బాగుందని, తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా సేకరిస్తున్నారని అలాగే మరుగుదొడ్లను సక్రమంగా వాడుతున్నామని వారి అభిప్రాయాన్ని టీం సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్, డిప్యూటీ ఎంపీడీవో ఏజెయల్ నరసింహారావు, గ్రామ కార్యదర్శి ఏ. జయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి, ఈవూరి వాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొవ్వ సబ్ రిజిస్ట్రార్‌గా దుర్గారాణి

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ సబ్ రిజిస్టర్‌గా కె.దుర్గారాణి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. నందిగామ సబ్ రిజిస్టర్‌గా పని చేస్తున్న ఆమె డిప్యూటేషన్‌పై బదిలీ అయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇన్చార్జి పాలనలో కొనసాగుతున్న ఈ కార్యాలయంకు సబ్ రిజిస్టర్‌గా వచ్చిన దుర్గారాణిని డాక్యుమెంట్ రైటర్స్ కలిసి అభినందనలు తెలిపారు.

బాలుడి వైద్యానికి విరాళం

ప్రజాశక్తి-ఉంగుటూరు: విద్యార్థి దశ నుండే సేవాగుణాన్ని అలవరించుకోవాలని ఉషా రామా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ అన్నారు. భీమవరంనకు చెందిన కాపారపు దుర్గాప్రసాద్, సంధ్యా దంపతుల మూడు సంవత్సరాల కుమారుడు బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్న విహాంత్ అర్జున్ వైద్యం నిమిత్తం తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థుల నుండి రూ,42, 00 విరాళాలు సేకరించి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చదువుతో పాటుగా సేవా గుణాన్ని అలవర్చుకోవడం ద్వారా సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కాగలుగుతారని, ఆపదలో ఉన్న వారికి తన వంతుగా సహాయం చేసే ఆలోచన కలిగి ఉండడం అభినందనీయం అని ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుంకరరాంబ్రహ్మం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

18 కుటుంబాలు దత్తత

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 పథకంలో భాగంగా అశ్వరావుపాలెం గ్రామంలోని 18 ఎస్టీ కుటుంబాలను ఆ గ్రామ సర్పంచ్ పి.లంకమ్మ ప్రసాద్ దత్తత తీసుకున్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద దత్తత తీసుకునే కార్యక్రమం నిర్వహించారు. ఆయనతో పాటు గ్రామంలోని సచివాలయ సిబ్బంది కూడా ఒక్కొక్క బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ బ్రహ్మానంద బాబు, ఉప సర్పంచ్ వై.నాగరాజు పాల్గొన్నారు.

ప్రవీణ్‌కుమార్‌కు అభినందన

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఇటీవల ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కొండా ప్రవీణ్ కుమార్‌ను ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోలి వసంతకుమార్ మంగళవారం ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట కిరణ్ పాల్గొన్నారు.

శేషమ్మకు నివాళి

ప్రజాశక్తి-కంకిపాడు

ఉప్పులూరు గ్రామానికి సిపిఎం అభిమాని మేడూరి శేషమ్మ సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. శేషమ్మ మృతదేహాన్ని సిపిఎం జిల్లా నాయకులు పి.రంగారావు, మండల కార్యదర్శి నరేష్, సీనియర్ నాయకురాలు నాగేశ్వరమ్మ, మండల కమిటీ సభ్యులు చంటిబాబు, శ్రీహరి రమేష్, శివశంకర్, అంజనేయులు, రెడ్డియ్య సందర్శించి నివాళులర్పించారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు

ఆపద సమయంలో ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పడుతుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. పామర్రు మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం ఆయన పర్యటించి లబ్ధిదారులకు నేరుగా నగదు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పామరు మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పామర్రు పంచాయతీ నెంబర్ మంతెన రామాంజనేయులు, మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీ దాసు, యార్డ్ మాజీ చైర్మన్ మండపాక శంకర్ బాబు, పామర్రు పట్టణ టిడిపి అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి ఆటోలో వ్యవసాయ కూలీలను తీసుకువెళ్తున్న ఆటో డ్రైవర్లకు గుడ్లవల్లేరు ఎస్సై ఎన్‌వివి సత్యనారాయణ మంగళవారం చలానాలను విధించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో గత మూడు రోజులుగా వాహనాల తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గత మూడు రోజులుగా నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపే 50 మంది వాహనదారులకు చలానాలను విధించినట్లు ఆయన తెలిపారు. అలాగే పాత చలానాలు కట్టని 80 మందితో చలానాలు కట్టించినట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సంబంధిత పత్రాలు దగ్గర పెట్టుకుని వాహనాలను నడపాలని కోరారు. ఆటో డ్రైవర్లు ఆటోలో ఆరుగురు మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చలానాలు తప్పవని హెచ్చరించారు. రోడ్డుపై ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలను నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-గన్నవరం

పోక్స్ కేసులో ఇరుక్కుంటే ఆరేళ్ల జైలు శిక్ష తప్పదని గన్నవరం ఎస్ఐ శ్రీధర్ చెప్పారు. గన్నవరం మండలం కేసరపల్లి వికెఆర్ కళాశాలలో మంగళవారం పోక్స్ చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ చాలా మంది యువకులు పోక్సో గురించి తెలియక ఆడపిల్లల జోలికి వెళు తున్నారని, ఆ తర్వాత కేసులో ఇరుక్కుని జైల్లో మగ్గిపోతున్నారని చెప్పారు. చదువుకునే యువకులు కేవలం చదువుకే పరిమితం కావాలి తప్ప ఆడపిల్లల జోలికి వెళ్లొద్దని హెచ్చరించారు. చదువే జీవితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం : శివశంకర్

ప్రజాశక్తి-గన్నవరం: క్షేత్రస్థాయిలో లయన్స్ క్లబ్స్ ద్వారా సేవలు మరింత విస్తృతం చేయాలని పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లైన్ లింగం శివశంకర్ అన్నారు. హనుమాన్‌జంక్షన్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా దృష్టి సంరక్షణ, అన్న ప్రసాద వితరణ, యువత సాధికారత, మధుమేహంపై అవగాహన, పర్యావరణ పరిరక్షణ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కోట్లాది మంది ప్రజల అవసరాలను గమనించి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రకతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విపత్తు సాయంగా కోట్లాది రూపాయలు వెచ్చించిన ఘనత లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థకే దక్కుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వారెన్ బఫెట్ బిల్ గేట్స్ లాంటి మేధావులు లయన్స్ క్లబ్‌తో పనిచేయటానికి ఆసక్తి చూపుతున్నారంటే లయన్స్ ఇంటర్నేషనల్ గొప్పతనం అర్థమవుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో కూడా ప్రజల అవసరాలను గుర్తించి అనుగుణంగా సేవలందించేలా నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. హనుమాన్‌జంక్షన్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పంచకర్ల చక్రవర్తి, కార్యదర్శిగా మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారిగా అక్కినేని రాఘవేంద్రరావు, నందిగం స్వామి, ఆళ్ల గోపాలకష్ణ, గూడపాటి రత్న శేఖర్‌లతో కూడిన కార్యవర్గాన్ని లయన్స్ జిల్లా పూర్వపు గవర్నర్ మిరియాల వెంకటేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మాజీ గవర్నర్లు శంకర్‌గుప్తా, వైపిసి ప్రసాద్, గద్దే శేషగిరి, వైస్ గవర్నర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దినేని చక్రధర్, ముత్య ప్రసాద్, దుత్తా శ్రీనివాస్, కొల్లి రామకృష్ణ ప్రసాద్, జాన్ బాబు, భాను సుందర్ కుమార్, రీజినల్ చైర్మన్ గాజుల రామారావు, డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

నందిగామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ, ఎంఎల్‌ఎ సౌమ్య, తదితరులు

ప్రజాశక్తి- నందిగామ : వివిధ రకాల పంటలను ఒక క్రమపద్ధతిలో పండించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెగుళ్ళ, కలుపు మొక్కల వంటి సమస్యలతో పాటు ఎరువుల అవసరమూ తగ్గుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం నందిగామ మండలం కేతవీరునిపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి ప్రస్తుతం ఏ పంటలు పండిస్తున్నారు, ఏవైనా సమస్యలున్నాయా అనే వివరాలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉచితంగా పండ్ల, పూల మొక్కల సాగును చేపట్టవచ్చని, ఉద్యాన పంటలతో రైతులకు అధిక, సుస్థిర ఆదాయాలు లభిస్తాయన్నారు. పశుపోషణ ద్వారా కూడా అదనపు ఆదాయం పొందొచ్చని, ప్రస్తుతం ప్రభుత్వాలు అందుబాటులో ఉంచిన పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అగ్రీటెక్‌పైనా అవగాహన

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల అధికారులూ పాల్గొంటున్నారని అన్నారు. సాగు వరంగా రైతుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి శాస్త్రవేత్తలు, అధికారుల ద్వారా సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. అగ్రి టెక్‌పైనా అవగాహన కల్పిస్తున్నామని, సాగు ఖర్చులు తగ్గించి, దిగుబడులు పెరిగేలా సలహాలు సూచనలు ఇస్తున్నట్లు వివరించారు. పశుపోషణలో మేలైన మార్గాలను అవలంబించడం ద్వారా పాల ఉత్పత్తిని పెంచేందుకు తద్వారా పాడి రైతులకు అదనపు ఆదాయం వచ్చేందుకు వీలుగా పైలట్ ప్రాజెక్టుగా కేతవీరునిపాడులో యానిమల్ హాస్టల్ ప్రారంభించే యోచనలో ఉన్నామని, ఇందుకు రైతులు కూడా సుముఖంగా ఉన్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడారు. **తిరువూరు** : తిరువూరు మండలంలోని వామకుంట్ల గ్రామం లో సర్పంచ్ వంగల సత్యనారాయణ అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి పి.పద్మ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పిఎం ప్రణామ్ స్కీమ్ గైడ్లైన్స్ ప్రకారం రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని 15 శాతం మేర తగ్గించే లా ప్రత్యామ్నాయంగా జీవ న ఎరువులు, నానో యూరియా, నానో డిఎపి వినియోగిస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆమె సూచించారు. ఎంపిడిఒ సి.హెచ్. రవిబాబు, తహశీల్దారు ఎం.ఉదయ భాస్కర్ రావు మాట్లాడారు. **జగ్గయ్యపేట:** మండలంలోని రామచంద్రునిపేట మరియు తక్కెళ్ళపాడు గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు . తక్కెళ్ళపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలాక్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. **వత్సవాయి :** ఫోటో రెండు, ఎరువుల వురుగు మందుల వాడకాలు తగ్గించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని దబ్బాకుపల్లి, వేములనర్వ గ్రామల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి.సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు వత్సవాయి మండల రెవిన్యూ అధికారి జి.వెంకటేశ్వరరావు, మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి. రాంబాబు, దబ్బాకుపల్లి గ్రామ సర్పంచ్ చిన్న నాగేశ్వరావు, వేములనర్వ గ్రామ సర్పంచ్. లక్ష్మీనారాయణ, గ్రామ నాయకులు శ్రీనివాసరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని చంద్రాల, వెదురు బీడం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ రసాయనిక ఎరువులను 15శాతం తగ్గించుకొని వాటి స్థానంలో సేంద్రీయ ఎరువులను వేయాలన్నారు. జీవన ఎరువులు వాడటం వల్ల నేలలో ఉన్న బాస్వరం మొక్కకు అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ మోనిషా సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. తహశీల్దార్ అబ్దుల్ దరియా మాట్లాడుతూ కౌలు రైతు గుర్తింపు కార్డుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో సంధ్యారాణి, ఏఈఓ నాగరాజు, వివిఏలు సాయిరాజు, దివ్య, అన్నపూర్ణ, రైతులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** కూనపరాజు పర్వ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సుశీల దేవి మాట్లాడారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు, కాచవరం రైతు సేవ కేంద్రాల్లో మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి రజని అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.

రైతాంగ సమస్యలు పట్టని ప్రభుత్వం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని రైతాంగ సమస్యలు ఈ ప్రభుత్వాలకు పట్టడం లేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు అన్నారు. రైతు సంఘం మండల మహాసభ రెడ్డిగూడెం మండలం, రంగాపురం గ్రామ పంచాయతీ శివారు తాడిగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది. ముందుగా రైతు సంఘం జెండాను తాడి సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పివి.ఆంజనేయులు మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, సబ్సిడీపై రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. తెగుళ్లతో అన్ని రకాల పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయన్నారు. అనంతరం 7 తీర్మానాలను మహాసభ ఆమోదించింది. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని, చెరువులకు పడిన గండ్లను పూడ్చాలని, రైతుల పొలాలకు వెళ్ళన్న అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయాలని, దెబ్బతిన్న బ్రిడ్జిలను వెంటనే మరమ్మతులు చేయాలని, నూజివీడు మామిడి పరిశ్రమ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని ఈ మహాసభ తీర్మానించింది. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ : అధ్యక్షులుగా జంగా వెంకటరెడ్డి, కార్యదర్శిగా గోగులమూడి అప్పిరెడ్డి, సభ్యులుగా ఎం.మాధవరెడ్డి, చంద్రరావు, చిట్టిబాబు, ఏసుబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యూనిఫాం పంపిణీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రభుత్వం, దాతలు అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సూచించారు. మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని పొట్టి శ్రీరాములు జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. 'ది కృష్ణలంక వాకర్స్ అసోసియేషన్' గౌరవ అధ్యక్షుడు దమ్మాలపాటి రంగారావు, ఈశ్వరి విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్‌ను సమకూర్చారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు యూనిఫామ్‌ను స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ కళాశాల విద్యార్థులందరికీ ప్రతి ఏడాది యూనిఫామ్ అందచేయడం చాలా గొప్ప విషయమని చెప్పారు. దాతలు దమ్మాలపాటి రంగారావు, ఈశ్వరి మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చేసిన కృషి వల్లనే ఈ కళాశాల ఏర్పాటైందన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి శంకర్ బాబు, గొరిపర్తి నామేశ్వరరావు, కొప్పూరి కిరణ్, పేరేపి ఈశ్వర్, కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : స్థానిక డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఆవరణలో గురువారం జులై 24న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ మస్తాన్ వలి, జాఫర్ సాదిక్ ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాక్స్ విజన్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లచే ఈ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. మాక్స్ విజన్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ఈ శిబిరంలో ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు తమ సేవలు అందిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఇతర వివరములకు 9848029150 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నందిగామ : లయన్స్ క్లబ్ ఆఫ్ ముప్పాళ్ళ ఆధ్వర్యంలో లయన్స్ జిల్లా ట్రస్టు వారి సహకారంతో డాక్టర్ వై.జగన్ మోహనరావు మెమోరియల్ చైల్డ్ ఐ కేర్ కార్యక్రమం ముప్పాళ్ళ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. పాఠశాలలోని మొత్తం 250 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 22 విద్యార్థులకు దృష్టిలోపం వున్నట్లు గుర్తించారు. వారికి జిల్లా ట్రస్టు తరుపున ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లయన్ దేవినేని కిషోర్ కుమారు కళ్లజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ యర్రంరెడ్డి గాంధీ, పాఠశాల హెడ మాష్టర్ పెసరమెల్లి జాన్ బాబు, లయన్స్ క్లబ్ ఆఫ్ ముప్పాళ్ళ కార్యదర్శి రేళ్ళ కోటేశ్వరరావు, కోశాధికారి పోసాని గురునాధం, సభ్యులు రాయిడి లక్ష్మీ నరసింహారావు, నూకవరపు సాంబశివరావు, చెరుకుమల్లి శ్రీనివాసరావు, జోన్ చైర్ పర్సన్ మందడపు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతానందన్‌కు ఘన నివాళి

జగ్గయ్యపేటలో

మైలవరంలో..

సిపిఎం సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - మైలవరం : ప్రముఖ సిపిఎం నేత కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళవారం నివాళు లర్పించారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ సిపిఎంకు ఆయన మృతి తీరని లోటన్నారు. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న శ్రమజీవులు హక్కుల కోసం పోరాడిన యోధుడని నేటి తరం వారందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు, న్యాయవాది రావూరి రమేష్ బాబు, కోట సురేష్, ప్రసాద్, శ్రీనివాసరావు ముఠా, ఆటో కార్మికులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** కమ్యూనిస్ట్ ఉద్యమంలో ప్రముఖ నేత, అనుభవజ్ఞుడు వి.ఎస్.అచ్యుతానందన్ (102) మృతికి పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్, డివిఆర్ నగర్ సిపిఎం కార్యాలయంలో మంగళవారం అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన అచ్యుతానందన్ చిత్రపటానికి సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్.నాగమణి, డివిఆర్ నగర్ సిపిఎం కార్యాలయంలో అచ్యుతానంద చిత్రపటానికి

కౌన్సిల్ సమావేశం రసాభాస

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ కొలిక పోగు నిర్మల అధ్యక్షతన మంగళవారం జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశం రసాభాసగా జరిగింది. ఎజెండాలోని 30 అంశాల్లో ఒకటో దానిలో బిపిఎస్ 2019, ఎల్ఆర్ఎస్ 2020 కింద నగర పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం రూ.2.50 కోట్లు మంజూరు చేసిందని, వాటితో సిమెంట్ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణానికి వార్డుల వారీగా జరిగిన కేటాయింపులను కౌన్సిల్ ఆమోదానికి తీసుకొచ్చారు. ఇక్కడే అధికార, ప్రతిపక్ష సభ్యుల మాటల యుద్ధం ప్రారంభమైంది. తమ పార్టీ(వైసిపి)లో గెలిచి టీడీపీలోకి వచ్చిన ఏడుగురు కౌన్సిలర్ల వార్డులకు, ముగ్గురు కౌన్సిలర్ల వార్డులకే రూ.2.50 కోట్లు నిధులు కేటాయించుకోవటం దుర్మార్గమని, ప్రతి పక్ష వార్డులకు కూడా కేటాయించాలని వైసిపి కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాద్, షేక్ నదియా, వైస్ చైర్ పర్సన్ గుమ్మా వెంకటేశ్వరి విజ్ఞప్తి చేశారు. టిడిపి కౌన్సిలర్లు హుస్సేన్, నాళ్ల సురేంద్ర మీ నాలుగున్నర ఏళ్ల నగర పంచాయతీ పాలనలో తమ ముగ్గురు వార్డులకు విధులు కేటాయించకుండా వివక్ష చూపారని ఆరోపించారు. దీంతో ఛాలెంజ్ చెప్తున్నా తమ పాలనలో 20 వార్డులకు సమానంగా అభివృద్ధికి నిధులు కేటాయించామని పరస శ్రీనివాసరావు తెలిపారు. దీంతో సమావేశం వాదవాదోపనలతో దద్దరిల్లింది. సహనం కోల్పోయిన వైసీపీ సభ్యులు ఎజెండా కాపీలను విసిరివేసి ఏకపక్షంగా కొన్ని వార్డులకే కేటాయించడం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ బయటకు వెళ్లిపోయారు. దీంతో ఏజెండాలోని 30 అంశాలను మెజార్టీ సభ్యులు అంగీకరిం చడంతో చైర్పర్సన్ సమావేశం ముగిసిందని చెబుతుండగా వైసిపి సభ్యులు లోపలకొచ్చి సమావేశం కొనసాగించమని పట్టుపట్టారు. దీంతో అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య సమావేశం రసాభాసాగా మారింది. బయటికి వెళ్తున్న చైర్‌పర్సన్‌ను వెళ్లనీయకుండా వైసిపి కౌన్సిలర్లు అడ్డుకున్నారు. సమావేశం ముగిశాక వచ్చి సమావేశం నిర్వహించమని అడగడంపై టిడిపి సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక సందర్భంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. చివరకు చైర్‌పర్సన్‌ను టిడిపి సభ్యులు బయటకు తీసుకెళ్లడంతో వాతావరణం చల్లబడింది. ఈ సమావేశంలో కమిషనర్ మనోజ్, టిపిఒ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధిలో వివక్ష లేదు - చైర్ పర్సన్

మొత్తం రూ.ఐదు కోట్లు నగర పంచాయతీ అభివృద్ధికి మంజూరయ్యాయని, మొదటి విడతలో రూ.2.50 కోట్లు వచ్చాయని, వీటిలో కొన్ని వైసిపి వార్డుల్లో సిసి రోడ్లకు కేటాయించామని, వివక్ష లేదని చైర్ పర్సన్ నిర్మల, కౌన్సిలర్ సురేంద్ర తెలిపారు. సమావేశం అనంతరం వారు చైర్పర్సన్ ఛాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఇంకా రూ.2.50 కోట్లు వస్తాయని వాటిలో అన్ని వార్డుల అభివృద్ధికి కేటాయింపులు చేస్తామని ఎమ్మెల్యే శ్రీనివాసరావు గత సమావేశంలోనే వెల్లడించారని చైర్పర్సన్ తెలిపారు.

టిబిపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పశ్చిమంలోని 51వ డివిజన్ పలు అభివృద్ధి కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు సుజనా చౌదరి పాల్గొన్నారు. అనంతరం కొత్తపేట షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ హాస్పిటల్‌లోని టీబీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన టిబి ముక్తి భారత్ అభియాన్ కరపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేష్, మహదేవ్ అప్పాజీ, కూటమి నేతలు అడ్డూరి శ్రీరామ్, నాగుల్ మీరా, సుభాషి సరిత, టిబి సిబ్బంది పాల్గొన్నారు.

విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి ఖమ్మం పట్టణానికి చెందిన తోటకూర రమేష్, స్ఫూర్తి దంపతులు రూ.25,001లు విరాళంగా అందజేశారు.

వత్సవాయి : పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్యాన్నదాన పథకానికి ఎన్నారై వేగినేటి చంద్రశేఖర్ రూ.10116లు విరాళంగా ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు సూపరింటెండెంట్ లక్ష్మణ్‌కు అందజేశారు. దాతను ఆలయ అధికారులు సత్కరించారు.

గుండేరు వంతెన రోడ్డుకు గండి

పలు గ్రామాలకు స్తంభించిన రాకపోకలు

ప్రజాశక్తి-చల్లపల్లి

నాలుగు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఉన్న ఏకైక వంతెనకు ఉన్న రోడ్డు డ్రెయిన్ ప్రవాహానికి గండిపడి మంగళవారం సాయంత్రం కొట్టుకుపోయింది. దీంతో చల్లపల్లి-మచిలీపట్నం జాతీయ రహదారి నుంచి కొత్తమాజేరు, బోగిరెడ్డిపల్లి, చిన్నాపురం, యాదర ప్రాంతాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. గుండేరులో తూటు, గుర్రపుడెక్క తొలగించకపోవటంతో ఎగువ నుంచి వచ్చిన నీటి కారణంగా ఈనెల 19వ తేదీ రాత్రి డెక్కంతా వచ్చి కొత్తమాజేరు వంతెన వద్ద పేరుకుపోయింది. నీటి ప్రవాహం ముందుకు వెళ్ళే పరిస్థితి లేదు. వంతెనకు ఉన్న 12 కానాలలో కేవలం రోడ్డుకు ఆనుకుని ఉన్న కానాలో నుంచి మాత్రమే నీరు ముందుకు ప్రవహించటంతో అక్కడ రోడ్డు కోతకు గురైంది. రెండు పొక్లెయిన్లు పనులు చేస్తున్నా... మూడు రోజులు నుంచి కొద్దిపాటి గుర్రపుడెక్క కూడా తొలగించలేకపోయారు. అయితే ఎక్కడైతే రోడ్డు కోతకు గురైందో అక్కడే కానా వద్ద గుర్రపుడెక్కను తొలగించటంతో ప్రవాహం పెరిగి రోడ్డు మరింత కోతకు గురైంది. ప్రవాహ వేగానికి మంగళవారం సాయంత్రానికి రోడ్డుకు పూర్తిగా గండిపడి రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. మంగళవారం సాయంత్రం రోడ్డు ఒక్కసారిగా కిందకు కుంగిపోయి అక్కడ పెద్ద గుంటపడింది. ఆసమయంలో అక్కడ ఎవరూ లేకపోవటంతో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. రోడ్డు కూలటానికి కొంత సమయం ముందే స్కూల్ పిల్లలతో ఆర్టీసి బడిబస్సు అటుగా వెళ్ళింది. అదే సమయంలో రోడ్డుకు గండి పడితే పరిస్థితి వర్ణించలేనిది. నిత్యం రద్దీగా ఉండే ఆమార్గంలో రోడ్డుకు గండిపడటంతో పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకుల అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు ఈపరిస్థితి ఏర్పడిందని దుయ్యబడుతున్నారు. అసలే శిథిలావస్తలో ఉన్న వంతెనపై భారీ పోర్టెయిన్లు ఎక్కించటం వల్ల వంతెనకు కూడా ముంప్పు ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్నారు. వెంటనే అధికారులు, పాలకులు స్పందించి రోడ్డును బాగు చేయించి రాకపోకలను పునరుద్ధరించాలని వేడుకుంటున్నారు.

అధికారుల పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాల మేరకు ఆర్అండ్బి అధికారులుకొత్తమాజేరు వంతెన అప్రోచ్ రోడ్డు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఆర్అండ్బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లోకేశ్వరరావు, డీఈఈ సంగీత, ఏఈఈ సురేష్ వచ్చి పరిస్థితిని పరిశీలించారు. బుధవారం గండి పూడ్చే పనులను చేపడతామని అధికారులు తెలిపారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ: మోదుమూడి పాత ఎడ్లంక గ్రామాలలో సుపరిపాలన ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బోబ్బా ఆధ్వర్యంలో మోదుమూడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రజలకు అందుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అదేవిధంగా భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు కర్ర సుధాకర్, పర్చూరి దుర్గాప్రసాద్, బండే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పాత ఎడ్ల లంక గ్రామంలో మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కనపర్తి శ్రీనివాసరావు, మాచవరపు ఆదినారాయణ, బచ్చు రఘునాథ్ ప్రసాద్, డేగల రాఘవ పాల్గొన్నారు. **పమిడిముక్కల:** కూటమి ప్రభుత్వం సంక్షేమ ఫలాలను పేదలకు అందిస్తుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మంగళవారం మండలంలోని మంటాడ గ్రామంలో ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, సీనియర్ టిడిపి నాయకులు కుమ్మర రామారావు, మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఐఐటి ర్యాంకర్ హారికకు అభినందన

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఐఐటి మద్రాస్లో సిఎస్ఈ సీటు సాధించిన హారికకు ఉయ్యూరు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. సంఘం సభ్యులు చిరంజీవి హారికను అభినందిస్తూ రూ.75 వేలు నగదు అందచేశారు. ఈ సందర్భంగా హారికకు పద్మశాలి ప్రముఖులు ఎంవిఎస్ మూర్తి, బోస్, ఈశ్వర్, గోలి శ్రీనివాస్, నందం ప్రసాద్, పానకాలరావు, తులసీ రామ్, సాంబశివరావు, నాంచారయ్య , గాంధీ, ఆకునూరు సర్పంచి గోలి వసంత కుమార్ తదితరులు అభినందించారు.

పేదరికం లేని సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: పేదలను గుర్తించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా సచివాలయ సిబ్బంది పని చేయాలని, ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మచిలీపట్నం నగర కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాల్రావు పేర్కొన్నారు. మంగళవారం పి4 కార్యక్రమంపై 45వ డివిజన్లో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సమతుల్యంగా అభివృద్ధి చేయడం, సంపన్నులు, పేదలను ఒకే వేదిక పైకి తీసుకురావడం పి4 పథకం ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ పి.వి.ఫణికుమార్, మురళీధర్, బొల్లా ప్రసాద్, రఘు పాల్గొన్నారు.

ఎన్నికల వాగ్దానాలన్నీ అమలు చేయాలి

ప్రజాశక్తి-మొవ్వ: మండల పరిధిలో కూచిపూడి గ్రామంలో తాతా రాంబాబు ఇంటి ఆవరణలో వైసిపి విస్తృత సమావేశం మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేశారన్నారు. బాబు షూరిటీ జాబు గ్యారెంటీ అనేది అంతా మోసమని ఆ నినాదంతో ప్రజలను మభ్య పెట్టి ఎన్నికలలో గెలిచారని, ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, సర్పంచ్ తాతా రజిని తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి ఆలయం సందర్శన

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలో కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని విజిలెన్స్ స్టేట్ అడిషనల్ డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ ఎల్.వి రమణమూర్తి మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రమణ మూర్తి దంపతులుకు దేవస్థానం ఉప పర్యవేక్షణ అధికారి అచ్యుత మధుసూదన్రావు స్వామి వార చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలు అందజేశారు.



నాగబాబుకు సత్కారం

ప్రజాశక్తి-మోపిదేవి: ఎనభై ఏళ్ల వృద్ధుడిని దత్తత తీసుకున్న ట్యాంక్ వాచర్ యర్రంశెట్టి నాగబాబు స్ఫూర్తిప్రదాత అని పీ4 రాష్ట్ర ప్రోగ్రాం అధికారి అనపర్తి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మోపిదేవి మండలం మెరకనపల్లిలో పీ4 గ్రామసభ జరిగింది. గ్రామంలో తనకంటూ ఎవరూ లేక ఒంటరి బ్రతుకు సాగిస్తున్న వంగల నాంచారయ్యను గ్రామ పంచాయతీ ట్యాంక్ వాచరుగా పని చేస్తున్న అరవై ఏళ్ల యర్రంశెట్టి నాగబాబు పీ4 కార్యక్రమం ద్వారా దత్తత తీసుకున్నట్లు తెలుసుకుని నాగబాబును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పీ4 కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి వేణుమూడి సాయిబాబా, ఎంపీపీ రావి దుర్గావాణి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, వైస్ ఎంపీపీ నడకుదుటి జనని కుమారి, సర్పంచ్ యర్రంశెట్టి ధన రాజ్యలక్ష్మి, మోపిదేవి ఎంపీడీఓ స్వర్ణ భారతి, చల్లపల్లి ఎంపీడీవో డాక్టర్ ఏవీ రమణ, డీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

చందనోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిర ఆవరణలోని తాజుద్దీన్ బాబా మందిరంలో బాబా వారికి చందోనోత్సవాన్ని మంగళవారం ఆ మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీకుమారి దంపతుల ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం సాయికి ప్రత్యేక పూజలు చేశారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్, నాగవల్లీ, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ : సమాచార హక్కు చట్టంపై అధికారులు అలసత్వం వహించవద్దని గుడివాడ విభాగ సహకార అధికారి కె కృష్ణకాంత్ అధికారులకు తగు సూచనలిచ్చారు. గుడివాడ విభాగ సహకార అధికారి కార్యాలయంలో మంగళవారం సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డిఎల్సివో కష్ణకాంత్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై కార్యాలయ సిబ్బంది ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సక్రమంగా అమలు చేయాలని పేర్కొన్నారు. అలాగే సంబంధిత రికార్డులు కచ్చితంగా నిర్వహించాలని, ఈ చట్టం ద్వారా సమాచారం కోరువారికి తగువిధంగా సహకరించాలని సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో డిఎల్సివో కార్యాలయ సూపరింటెండెంట్ ఎన్ హరనాథ్ బాబు, రత్నగిరి, నరేష్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిఆర్వన్ యాక్టివిటీస్ నిర్వహించాలి

ప్రజాశక్తి-గుడివాడ : పిఆర్వన్ యాక్టివిటీస్ ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు పూర్తవ్వాలని డిప్యూటీ ఎంపీడీవో జి శ్రీనివాసరావు పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం గుడివాడ మండల పరిషత్ కార్యాలయం నందు డిపిఓ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీ యాప్ నందు కార్యదర్శులు చేయవలసిన అన్ని ఎడిషన్లకు 24వ తేదీన రాత్రి 12 గంటల వరకు మాత్రమే పని చేస్తుందన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు త్రాగునీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, ఎప్పటికప్పుడు డ్రైనేజీని బాగు చేయించి వర్షపు నీరు సక్రమంగా పారుదల అయ్యేటట్లు చూడాలన్నారు. లీకులు వెంటనే అరికట్టి త్రాగునీరు రెండు పూటల విధిగా క్లోరినేషన్ చేసిన తరువాతనే గ్రామ ప్రజలకు విడుదల చేయాలని కార్యదర్శిలను ఆదేశించారు. గ్రామములో ఎస్ఎస్జి టీం విజిట్కు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. ఈ సమావేశంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వాహనదారులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-పామర్రు: ద్విచక్ర వాహనదారులు వాహన పత్రాలను, లైసెన్సును తప్పక కలిగి ఉండాలని గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ అన్నారు. మంగళవారం పామర్రు నాలుగు రోడ్ల సెంటర్లో వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇయ్యారాదని తల్లిదండ్రులకు సూచించారు. తనిఖీలలో భాగంగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద లైసెన్స్ లేకుండా నడుపుతున్న వాహనదారులకు మరియు మైనర్లు నడుపుతున్న వాహనాలు ఆపి వారికి మోటారు వాహనం చట్టం గురించి తెలియపరచి తగిన జరిమానాలు కూడా విధించారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్, రైటర్ శివయ్య పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు : ఎస్పి

మాట్లాడుతున్న ఎస్పి గంగాధరరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ హాలులో జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ సెక్షన్లలో పనిచేసే సిబ్బంది రికార్డులన్నీ ఎప్పటికప్పుడు అప్డేట్గా ఉంచాలని, ఏ ఒక్క సమాచారాన్ని నమోదు చేయడం ఆలస్యం చేయవద్దని సూచించారు.పెండింగ్ వర్క్ ఎప్పటికప్పుడు పూర్తిచేసి సిబ్బందికి అందవలసిన వాటిని సకాలంలో అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది కి రావాల్సిన బెనిఫిట్స్ అందించడంలో గాని, మరణించిన సిబ్బంది శాఖాపరమైన ప్రయోజనాలు వారి కుటుంబానికి అందజేయడంలో ఎటువంటి జాప్యం వహించవద్దన్నారు. సీనియారిటీ జాబితా అప్డేట్ చేయడంతో పాటు వారికి రావలసిన ప్రమోషన్లు సకాలంలో అందేలా కృషి చేయాలని తెలిపారు. ఏ సహాయం కావాలన్నా చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని, ఏ సమస్య వున్నా ధైర్యంగా తెలియజేయవచ్చానన్నారు. మరీ ముఖ్యంగా పనిచేసే చోట మహిళలకు పూర్తి భద్రత కల్పించవలసిన బాధ్యత ఉందని, మహిళలకు విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయవచ్చన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి నాయుడు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం ఎం సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.యంగన్న పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె తాత్కాలిక నిలుపుదల

విజయవాడలో సమ్మెలో మాట్లాడుతున్న కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం 279 జీఓ ద్వారా మునిసిపల్ కార్మికులకు ఈ కొద్ది పాటిపని, అరకొర వేతనాలు కూడా వచ్చే అవకాశం లేకుండా మెడకు ఉరివేసే విధానాలు తీసుకురావడానికి ఉవ్విళ్లూరుతుందని, వీటిని మరింత ఐక్యంగా మునిసిపల్ కార్మికులు తిప్పికొట్టాలని, అవసరమైతే లాఠీలు, అరెస్టులు, కేసులు, జైళ్లకైనా వెళ్లేందుకు సంసిద్ధంగా ఉండాలని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిూస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం నాటికి 28వ రోజుకు చేరిన మునిసిపల్ కార్మికుల సమ్మె తాత్కాలికంగా వాయిదా పడింది. ఈ సందర్భంగా ధర్నా చౌక్‌లో జరిగిన కార్యక్రమానికి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిూస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానుద్దేశించి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 279 జీఓ ద్వారా నగరాలు, మునిసిపాలిటీల్లో "వర్క్ ఔట్ సోర్సింగ్" విధానాన్ని తీసుకొచ్చి శానిటేషన్ నిర్వహణా మొత్తాన్ని అధికార పార్టీకి చెందిన కొద్దిపాటి అనుయాయ కాంట్రాక్టర్ల పరం చేస్తారని పేర్కొన్నారు. తద్వారా ప్రస్తుతం ఎంతోకొంత వెసులుబాటుగా ఉన్న ఆప్కాస్ స్థానంలో కాంట్రాక్టర్లు రంగ ప్రవేశం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 'వర్క్ ఔట్ సోర్సింగ్' విధానాన్ని అమలు చేయాలని సిఎం చంద్రబాబు చాలా గట్టిగా ఉన్నారని, స్వయంగా రాష్ట్ర మునిసిపల్ శాఖామంత్రి స్పష్టం చేశారని అన్నారు. ఇటువంటి ప్రమాదకరమైన విధానానికి వ్యతిరేకంగా త్వరలోనే ఒక కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని, దానికి కార్మికవర్గం సిద్ధంగా ఉండాలన్నారు. కొత్తగా పెంచిన వేతనాల ప్రకారం...క్యాటగిరి-1 సిబ్బందికి ఇప్పటి వరకు రూ.21,500 ఇస్తుండగా, దాన్ని రూ. 24,500, అలాగే క్యాటగిరీ 2 సిబ్బంది వేతనాలను రూ.18,500ల నుంచి రూ. 21,500లకు, క్యాటగిరీ 3 కార్మికులకు రూ. 15,000 లనుంచి 18,500లకు పెంచారని అన్నారు. అయితే ఈ వేతనాలు ఎప్పటి నుంచి అమలు చేస్తారనే అంశాన్ని జీఓలో పేర్కొనలేదన్నారు. దీని వలన ప్రతి ఇంజినీరింగ్ కార్మికుడు రూ.2,500 నుంచి మూడు వేల వరకు కోల్పోయారని, రాష్ట్రంలోని 9 వేల మంది ఇంజినీరింగ్ కార్మికులకు నష్టం జరిగిందని అన్నారు. తాము మొదటి నుంచి డిమాండ్ చేస్తూ వస్తున్న జీఓ నెంబర్ 36 ప్రకారం రూ.21,000, 24,500 ఇవ్వలేదని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు, ఆప్కాస్‌కార్మికుల పర్మినెంట్, గత 17 రోజుల సమ్మెకాలపు ఒప్పందాల్లో ఏ ఒక్కటీ కూడా ఈ ప్రభుత్వం అమలు చేయలేదని దుయ్యబట్టారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ రానున్న కాలంలో పొంచి ఉన్న ప్రమాదకర విధానాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడేందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని, అందుకు యూనియన్ అన్ని విధాలుగా కార్మికులకు అండదండలు ఇస్తుందని అన్నారు. కొన్ని కార్మిక సంఘాలు చేసి ద్రోహం వలన వేతనాల విషయంలో పూర్తి స్థాయిలో కార్మికులకు న్యాయం జరగలేదని, రానున్న కాలంలో ఇటువంటి మోసాలను ఎండగట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టి ప్రవీణ్, కోశాధికారి స్టీఫెన్‌బాబు, నాయకులు టి తిరుపతమ్మ, విజయలక్ష్మీ, దుర్గారావు, నల్ల శ్రీను, చి చిన్న, శీలం దాస్, వి సాంబులు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల 10వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్, కొండపల్లి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మేస్త్రి యం వాసు, ఎలక్ట్రీషన్స్ శ్రీను తిరుపతి రావు, నోజు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు 8వ రోజు మంగళవారం సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల గౌరవాధ్యక్షురాలు సోమోజు నాగమణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, ప్రజా సఘాల నాయకులు కోట కష్ణ, ఆర్ శేషు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎలకమ్మ, మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో సమ్మెలో పాల్గొన్న కార్మికులు

విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి - జి.కొండూరు : జి. కొండూరు గ్రామానికి చెందిన ముత్యాల మణిదీప్ ఆల్ ఇండియా ఐఐటీలో 13వ ర్యాంకు సాధించాడు. టాప్ టెన్‌లో ఒకటిగా ఉన్న హైదరాబాద్ ఐఐటీ క్యాంపస్‌లో విద్యార్థి సీటు సాధించారు. మణిదీప్ కుటుంబం తల్లిదండ్రులు వ్యవసాయ కూలీగా ఉంటూ మణిదీప్‌ను చదివించారు. మణిదీప్ ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యనభ్యసించాడు. ఈ సందర్భంగా తమ పూర్వ విద్యార్థి అయిన మణిదీప్‌ను వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎం.శ్రీనివాస్, కరెస్పాండెంట్‌ఎం.ఈశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు దరఖాస్తులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎంబీఏ /పీజీడీఎం ప్రవేశాలకు విశ్వాస ప్రవేశ పరీక్షగా పేరు కలిగిన జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఎక్స్‌ఏటీ) 2026 కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జేవియర్ అసోసియేషన్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎక్స్‌ఏఎంఐ) ప్రతినిధి కె .రాజేష్ చెప్పారు. జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎక్స్‌ఏటీ 2026 పరీక్ష జనవరి 4న దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. 75 ఏళ్లకు పైగా శాశ్వత వారసత్వంతో, జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఎక్స్‌ఏటీ కి ఉందన్నారు. దీనికి సంబంధించిన ప్రక్రియఎక్స్‌ఏటీ ఆన్ లైన్ డాట్ ఇన్‌లో రిజిస్ట్రేషన్ జరుగుతోందన్నారు. దేశ వ్యాప్తంగా 250 కంటే ఎక్కువ అగ్రశ్రేణి బీ పాఠశాలలు ఎక్స్ ఏటి పరీక్షని ఆమోదిస్తాయన్నారు. ఎక్స్ ఏ టీ భారతదేశంలో 75 కి పైగా సంవత్సరాల వారసత్వం కలిగిన ఏకైక ఎంబీఏ /పీ జీ డీ ఎం ప్రవేశ పరీక్ష అని, ఇది మేనేజ్ మెంట్ విద్యలో రాణించాలనుకునే అభ్యర్థులకు గోల్డెన్ స్టాండర్డ్‌గా గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఎక్స్ ఏ టీ 2026 పరీక్ష భారతదేశంలోని 100కి పైగా నగరాల్లో నిర్వహిస్తామని, ఇది మెట్రోపాలిటన్, నాన్ మెట్రోపాలిటన్ ప్రాంతాల అభ్యర్థులకు కూడా సమాన అవకాశాల్ని అందిస్తుందని తెలిపారు.

చక్కని ఫలితాలకు కెజిబివి టీచర్ల కృషి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కేజీబీవీల్లోని విద్యార్థులు చక్కని ఫలితాలు సాధించడానికి కేజీబీవీ టీచర్లు అంకితభావంతో చేసిన నిరంతర కృషి అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. విజయవాడ మారీస్ స్టెల్లా కాలేజీలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కేజీబీవీ టీచర్లకు శిక్షణ ఇచ్చే స్టేట్ రిసోర్స్ పర్సన్లకు ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో కేజీబీవీ సెక్రటరీ డి.దేవానందరెడ్డి, ఇగ్నస్ పహల్ వ్యవస్థాపకులు సుబీర్ శుక్లా , స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ భానుమూర్తి రాజు, ఎల్‌ఎఫ్‌ఈ వ్యవస్థాపకులు సిద్ధేశ్ పాల్గొన్నారు.

హనుమంతపాలెంలో 50 పడకల ఆస్పత్రికి స్థలం కేటాయింపు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం, హనుమంతపాలెం గ్రామంలో టిట్కో ఇళ్ల సమీపంలో గతంలో ఐదు ఎకరాలు స్థలాన్ని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించారు. ఆ స్థలం కేంద్రీయ విద్యాలయానికి అనువుగా లేనందున కేంద్రీయ విద్యాలయానికి వేరొక చోట భూమిని కేటాయించారు. ఆ ఐదు ఎకరాల స్థలాన్ని కేంద్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ మంత్రి గత పార్లమెంట్ సమావేశాల్లో మంజూరు చేయబడిన 50 పడకల ఆయుష్ రీసెర్చ్ ఆసుపత్రికి ఆ స్థలాన్నికేటాయించాలని ఎమ్మెల్యే సౌమ్య, కలెక్టర్ లక్ష్మీశాకు వినతి పత్రం ఇచ్చారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఆ ఐదు ఎకరాల స్థలాన్ని ఆయుష్ హాస్పటల్‌కు తక్షణమే కేటాయించవలసిందిగా ఆర్డీవోని ఆదేశించారు.

పి4 తో పేదల జీవితాలకు భరోసా

ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

సర్వేలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - నందిగామ : స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని 2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా ఈ విధానాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ నందిగామ మండలం, కేతవీరునిపాడులో పీ4 విధానానికి సంబంధించి బంగారు కుటుంబాల అవసరాలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంకా ఏవైనా బంగారు కుటుంబాలు రిజిస్టర్ కాకుండా మిగిలిపోయాయా? తదితర వివరాల నమోదుకు, డేటా కచ్చితత్వానికి జరుగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర దిశ దశను మార్చే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారని, ఈ విజన్‌కు సోపానాలు అయిన పది సూత్రాల్లో మొదటిది జీరో పావర్టీ అని, సమాజం నుంచి పేదరికాన్ని పూర్తిగా దూరంచేసే లక్ష్యంతో పీ4 విధానాన్ని తెచ్చినట్లు తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని.. ఇప్పటికే 3,669 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చారని, 28,992 కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. సమాజంలో ఏ ఒక్క కుటుంబమూ పేదరికంతో మగ్గిపోకూడదని, పీ4 విధానంతో ఎదిగేలా చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని, అర్హత ఉన్న కుటుంబం ఇంకా బంగారు కుటుంబాల జాబితాలో లేకుంటే ఆ కుటుంబాలను కూడా చేర్చడం జరుగుతుందన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి లేకపోవడం, రక్షిత తాగునీరు అందకపోవడం, బ్యాంకు ఖాతా, ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సౌకర్యం లేకపోవడం తదితర వివరాల ఆధారంగా జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. పీ4 విధానాన్ని అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అమలుచేసేందుకు వీలుగా డేటా చాలా కచ్చితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామసభలను కూడా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

26 మందికి జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 కేసులలోని చోదకులను ఆరవ ఆడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్‌లో స్థానిక 5వ ట్రాఫిక్ పోలీసు అధికారులు ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 26 మందిలో ఆరుగురికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున రూ.90వేలు, మిగిలిన 20 మందికి ఒక్కొక్కరికిరూ.10వేలు చొప్పున రూ.2 లక్షలు మొత్తం 26 మందికి రూ.2,90 లక్షలు జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎ.వి.రాజ శేఖర బాబు తెలిపారు.

17 శాతం వృద్ధి నమోదు చేసిన ఐడిబిఐ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐడిబిఐ బ్యాంక్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో (క్యూ1 ఎఫ్ వై26) నికర లాభం రూ.2,007 కోట్లు కాగా, గత ఏడాదికి పోల్చితే ఇది 17 శాతం బలమైన వద్ధిని నమోదు చేసిందని బ్యాంకు ప్రతినిధి డి.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్వహణా లాభం రూ.2,354 కోట్లుగా ఉందన్నారు. ఎన్‌ఐఎం 3.68 శాతంగా నమోదు కాగా, నికర వడ్డీ ఆదాయం రూ.3,166 కోట్లుగా ఉందని తెలిపారు. డిపాజిట్ ఖర్చు 01-2025కి 4.58 శాతంతో పోలిస్తే 01-2026కి 4.84 శాతంగా ఉందని, 25.39 శాతంగా ఉండగా, ఏడాది నుంచి ఏడాదికి వృద్ధి 297గా ఉందని తెలిపారు. ఆస్తులపై రాబడి 01-2025కి 1.83 శాతంతో పోలిస్తే 01-2026కి 18 బిపిఎస్ మెరుగుపడి 2.01 శాతానికి చేరుకుందన్నారు.

రికార్డు స్థాయిలో గెలాక్సీ ఆర్డర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 ఎఫ్‌ఈ స్మార్ట్‌ఫోన్‌లు రికార్డు స్థాయిలో ప్రీ-ఆర్డర్‌లను అందుకున్నాయని సంస్థ ఇన్చార్జి పి.పార్క్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. బ్రాండ్ ఏడో తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లకు వినియోగదారుల నుంచి అపూర్వ స్పందన, ఆసక్తిని ఇది సూచిస్తుందని తెలిపారు. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 ఎఫ్‌ఈలు మొదటి 48 గంటల్లో 2,10,000 ప్రీ-ఆర్డర్‌లను పొంది, మునుపటి రికార్డులను బద్దలుకొట్టాయన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.